WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు: 9492580091

Facebook.varadhi telangana

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 55
బుధవారం
30.10. 2024

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

## పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

## ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 :** దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు





## ఎనుముల కాదు..
# ఎగవేతల రేవంత్ రెడ్డి

- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం
- దేవుళ్లపై ఒట్టేసి.. మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం
- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి సభలో మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

**వారధి న్యూస్, వనపర్తి :** నాపై ఎన్ని కేసులు పెట్టి నా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ము ఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తా నని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నార న్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగి తే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్ల తో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరా టాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహిం చిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్ రావు పాల్గొన్నారు.

మిగతా 3 లో

## దీపావళి ముందు జన్వాడలో
# సారాబుడ్లు

## మద్యంతో కేటీఆర్ దీపావళి వేడుకలు



- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తాం
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
- హైడ్రావల్ల రియల్ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి.. అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

వారధి న్యూస్, హైదరాబాద్, : మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు‘ అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు

మిగతా 2 లో

## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

- దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు
- పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
- మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడి



2 లో..

## బూతుపురాణంలో కేసీఆర్ కుటుంబం దిట్ట

- తండ్రి బాటలోనే నడుస్తున్న కేటీఆర్
- దీపావళికి పూజలు చేయాలి.. దావత్‌లు చేస్తారా
- మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్



2 లో..

## 6 నుంచి సామాజిక, ఆర్థిక,
# కుల గణన సర్వే

## జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం

## ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

3 లో..

హైదరాబాద్,అక్టోబర్29 : భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర






## పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

- కేటీఆర్ వ్యక్తిగతంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహణ
- నిధుల గోల్‌మాల్‌పై ఎసిబికి మున్సిపల్ శాఖ ఫిర్యాదు

05



3 లో..

# టెట్ ఫైనల్ కీ విడుదల

## రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

12మంది మృతి.. 40మందికి పైగా క్షతగాత్రులు

3 లో..

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్



(మొదటిపేజీ తరువాయి)
ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ధి పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

(మొదటిపేజీ తరువాయి)
రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

## రేవంత్‌తో క్రీడకారులు వంశీ, హరికృష్ణల భేటీ
## ఇరువురిని అభినందించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, అక్టోబర్ 29 :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మొడెం వంశీ కలిసారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరపున బంగారు పతకం సాధించిన భద్రాచలంకు చెందిన వంశీ తనకు వచ్చిన పతకాన్ని సిఎంకు చూపారు. ఇటీవల జరిగిన సౌత్ ఆఫ్రికా కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ లో వంశీ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా వంశీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ పెంటాల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు వచ్చిన మెడల్స్‌ను సిఎంకు చూపగా ఆయన అభినందించారు.



# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

- దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు
- పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
- మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడి

**వారధి న్యూస్, ఖమ్మం :** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్ లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

# బూతుపురాణంలో కేసీఆర్ కుటుంబం దిట్ట

- తండ్రి బాటలోనే నడుస్తున్న కేటీఆర్
- దీపావళికి పూజలు చేయాలి.. దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్ధరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్



**వారధి న్యూస్, విశాఖపట్నం, :** కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కేటీఆర్ నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మి పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.

# అక్రమంగా ప్లాటు ఆక్రమణ, రిజిస్ట్రేషన్

**సబ్ రిజిస్ట్రార్ జ్యోతి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** అక్రమంగా ఆక్రమించిన భూమికి రిజిస్టర్ చేసిన సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. మేడ్చల్ కోర్టులో పోలీసులు మంగళవారం హాజరుపరచగా, 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. సుభాష్ నగర్‌లో 200 గజాల స్థలాన్ని నకిలీ పత్రాలతో బీఆర్ఎస్ నేత పద్మాజా రెడ్డి కబ్జా చేయగా. బీఆర్ఎస్ హయాంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి నకిలీ పత్రాలతో ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయడానికి సహకరించింది. కాగా ఇదే కేసులో ఇటీవల పద్మజా రెడ్డిని అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. తాజాగా ఈ కేసులో జ్యోతిని పోలీసులు అరెస్ట్ చేసి ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఓ ఖాళీ స్థలంపై కన్నేసిన కొందరు.. ఏకంగా ఆ స్థల యజమాని మృతి చెందినట్లు నకిలీ ధ్రువపత్రాన్ని సృష్టించారు. సబ్ రిజిస్ట్రార్ సాయంతో రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఇందులో కీలక సూత్రధారిగా ఉన్న బారాస మహిళా నేత, మరో ఐదుగురిని ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు జ్యోతిని మంగళవారం అరెస్టు చేసి మేడ్చల్ కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్‌కు సుభాష్‌నగర్-వెంకట్రాద్రినగర్‌లో 200 గజాల స్థలం ఉంది. ఆ స్థలం ఖాళీగా ఉన్నట్లు సుభాష్‌నగర్‌కు చెందిన భారాస మహిళా నేత పద్మజారెడ్డి, అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క(32) గుర్తించింది. హయత్‌నగర్‌కు చెందిన రేపాక కరుణాకర్(34)ను సంప్రదించింది. రూ.3.50 లక్షలు చెల్లించి నకిలీపత్రాల తయారీకి ఒప్పందం చేసుకుంది. ఇంటి యజమాని 1992లోనే మృతి చెందినట్లు మరణ ధ్రువపత్రం సృష్టించారు. రవిశంకర్ అనే వ్యక్తిని అతడి కుమారుడిగా సృష్టించారు. ఆధార్ కేంద్రం ఆపరేటర్‌గా గగనం నరేంద్ర(25) సహకారంతో హరీశ్ అనే వ్యక్తిని రవిశంకర్‌గా చూపించేందుకు నకిలీ పాన్‌కార్డు తయారు చేయించారు. దాంతో ఆధార్‌లో పేరు మార్పులు చేశారు. 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అప్పటి అధికారి జ్యోతి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారికి ఈ స్థలాన్ని రవిశంకర్ విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు. నిందితుల వద్ద పోలీసులు నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, స్కానర్ తదితర పరకరాలను స్వాధీనం చేసుకున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డ్రగ్స్ టెస్ట్ చేయాలి

- కాంట్రవర్సీకి కేంద్రంగా జన్వాడ ఫామ్ హౌజ్
- కేటీఆర్‌బినామిగా విజయ్ మద్దూరి
- రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. విజయ్ మద్దూరి కేటీఆర్ బినామి అని అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసును ఎలా దారి మళ్లించిందో అందరికీ తెలుసన్నా రు. జన్వాడ పామ్ హౌస్ అంటే నే కాంట్రవర్సీ అని అన్నారు. డ్రగ్స్ వ్యవహారం బయటికొచ్చిన ప్రతిసారి ఆ పార్టీ ఎమ్మెల్యేలు బయటికి వచ్చి మాట్లాడుతున్నారని ఆరోపించారు. సిగ్గు, శరం ఉంటే డ్రగ్స్ టెస్ట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..రాజ్ పాకాలా, విజయ్ మద్దూరిని వెనకేసుకు రావడానికి కేటీఆర్‌కు సిగ్గుండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే.. వాళ్ళు డ్రగ్స్ ని ప్రేరేపించాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం ఏం చేయాలనుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్ పాకాల తనకు డ్రగ్స్ ఇచ్చారని విజయ్ ఒప్పుకున్నారని చెప్పారు. ఇప్పుడు స్టేట్ మెంట్ మార్చుతున్నారని మండిపడ్డారు. ఫాంహౌస్ దొర కేసీఆర్ డీజీపీకి ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఈ కేసులో ఆయన పర్సనల్ ఇంట్రెస్ట్ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ బయటికి రావాలని, ఆయన ఎక్కడ ఉన్నారని ప్రజలు అడుతున్నారని అన్నారు.రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ నేత అనిల్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారాస ఎమ్మెల్యేందరికీ డ్రగ్స్ టెస్టులు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రగ్స్ బయట పడిన ప్రతిసారి వాళ్లు బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. భారాస ఎమ్మెల్యేలు డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలి. రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని వెనుకేసుకరావడానికి కేటీఆర్‌కు సిగ్గు ఉండాలి. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసుని ఏ విధంగా దారి మళ్లించిందో ప్రజలకు తెలుసు. జన్వాడ పామ్ హౌస్ అంటేనే వివాదాలకు కేంద్రం. ఒకసారి దీపావళి ఫెస్టివల్, ఇంకోసారి గృహ ప్రవేశం అంటున్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే.. వాళ్లు డ్రగ్స్‌ను ప్రేరేపించాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు. గతంలో వనపర్తిని వలసల వనపర్తి అనేవారని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బుద్దారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామన్నారు. కేసీఆర్‌తో వలసల వనపర్తి ని వరికోతల వనపర్తి అయ్యిందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నా రు. జీవో29 తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నడు అన్యాయం అంటే పిల్లల ఈపులు పగల కొడుతున్నడని అన్నారు. ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించడంలో ఫెయిల్ అయ్యారని.. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కరెంట్ బిల్లులు పెంచవద్దని కోట్లడితే పెంచలేదని అన్నారు. బీఆర్ఎస్ పోరాటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మెడలు వంచి రైతుబంధు ఇప్పిస్తాన న్నారు. మహిళలకి 2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు, వ్యవసాయ కూలీలకు చెప్పిన ట్లు హామీలు ఇవ్వాలన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్ లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 480 మందికి స్టే తెచ్చామన్నారు. అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరి స్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని హరీష్‌రావు హెచ్చరిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్‌రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్‌రావు నిలదీశారు. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల బాకీ పడిందని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు.



# పాతబస్తీ బాణాసంచా పేలుడులో ఇద్దరు మృతి

**వారధి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 29 :** నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతరాత్రి పాత బస్తీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు గత కొంత కాలంగా బాణాసంచా దుకాణం నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ముందుగానే టాపాసులు తీసుకువచ్చి ఇంట్లో నిలువ ఉంచు కున్నారు. రాత్రి ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిరి టపాసుల్లో పడడంతో మంటలు అంటుకున్నట్లు సమాచారం. ఒక్కసారిగా మంటలు పెరిగి ఇంట్లో ఉన్న బాణా సంచా మొత్తం పేలిపోయింది. ఈ పేలుడు దాటికి ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు వారి కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ దంపతులు మరణించారు. వారి కుమార్తె చికిత్స పొందుతోంది. బాణా సంచా ఇంట్లో నిలువ ఉంచవద్దని పోలీసులు చెబుతూనే ఉన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా దీపావళి టపాసులు విక్రయించే సమయంలో నిబంధనలు పాటించని దుకాణాదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లో బాణసంచా దుకాణంలో అగ్నిప్రమాదం జరిగిన పరాస్ బాణసంచా దుకాణంకు ఇచ్చిన అనుమతుల్ని రద్దు చేశామని తెలిపారు. టపాసులు విక్రయించే దుకాణాల్లో ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే ÷ర్ సర్వీసెస్ యాక్ట్ 1999 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సంవత్సరం దీపావళి సందర్భంగా టపాసుల విక్రయానికి అనుమతి కోరుతూ 6953 దరఖాస్తులు వచ్చాయని, అన్ని అంశాలను పరిశీలించి 6104 దుకాణాలకు అనుమతులు మంజూరు చేశామని తెలిపారు.

# వారం రోజుల్లో కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

## లీగల్ నోటీసులకు సమాధానం ఇచ్చిన బండి సంజయ్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు.కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టే వాళ్లు నోటీసులివ్వడమేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటాడుతామని చెప్పారు.

# రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

## 12మంది మృతి.. 40మందికి పైగా క్షతగాత్రులు

**జయపుర, అక్టోబర్ 29 :** రాజస్థాన్ లోని సీకర్ జిల్లాలో మంగళవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 12 మంది మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడ్డారు. సాలాసర్ నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు లక్షణ్‌గఢ్‌కు దాటిన తర్వాత ఒక కల్వర్ట్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగ్రాతులను లక్ష్మణ్ గఢ్‌లోని ఆసుపత్రిలో చేర్చగా పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సాలాసర్ నుంచి వస్తున్న బస్సు మధ్యాహ్న లక్ష్మణ్‌గఢ్ వద్ద అదుపుతప్పి ఒక కల్వర్ట్‌ను ఢీకొన్నట్టు జిల్లా ఎస్పీ భువన్ భూషణ్ తెలిపారు. 12 మంది ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని, వారిని లక్ష్మణ్‌గఢ్, సీకర్ ఆసుపత్రుల్లో చేర్చామని చెప్పారు. కాగా, ఏడుగురు ప్రయాణికులు లక్ష్మణ్‌గఢ్‌లో మృతిచెందినట్టు ఎస్‌కే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మొత్తం 27 మంది పేషెంట్లు తమ ఆసుపత్రికి వచ్చారని, ఇద్దరు మార్గమధ్యంలోనే మృతిచెందగా, చికిత్స అందిస్తుండగా మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఏడుగురు పేషెంట్లను తదుపరి చికిత్స కోసం జైపూర్‌కు పంపుతున్నామని, ప్రస్తుతం 22 నుంచి 23 మంది తమ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారని వివరించారు. సీకర్ జిల్లాలో బస్సు ప్రమాద ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# టెట్ ఫైనల్ కీ విడుదల

**వారధి న్యూస్, అమరావతి :** ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు సంబంధించిన ఫైనల్ కీ ని పాఠశాల విద్యాశాఖ మంగళవారం రాత్రి విడుదల చేసింది. వెబ్‌సైట్‌లో టెట్ ఫైనల్ కీ ఉంటుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలను నిర్వహించింది. అభ్యర్థుల అభ్యంతరాలను పరిశీలించిన తరువాత తుది కీ ని విడుదల చేసినట్లు ప్రకటించారు. టెట్‌కు మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగా 3,68,661 మంది పరీక్షలకు హాజరయ్యారు. నవంబర్ 2న ఫలితాలను విద్యాశాఖ షెడ్యూల్ ప్రకారం ప్రకటించే అవకాశాలున్నాయి. నవంబర్ మొదటివారంలో మెగా డీఎస్సీ-2024 నోటిఫికేషన్ ఇవ్వాలని విద్యాశాఖ యోచిస్తోంది. డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయనున్నారు.




# 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం
- ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

**వారధి న్యూస్, హైదరాబాద్ :** భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ (సీతక్క), శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని ఆయన అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లుగా మీ అందరికీ ప్రాధాన్యత ఉన్నదని, తమతమ జిల్లాలో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు మీ సేవలు ఒక ప్రాతిపదికగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5-7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



# ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

- కేటీఆర్ వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహణ
- నిధుల గోల్‌మాల్‌పై ఏసీబీకి మున్సిపల్ శాఖ ఫిర్యాదు


**వారధి న్యూస్, హైదరాబాద్ :** ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిధుల గోల్‌మాల్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కెటిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో ఫార్ములా వన్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగాయి. ఇందులో నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. దీంతో దీనిని పూర్తి రద్దు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసం జరిపిన కేటాయింపులపై ఏసీబీకి మున్సిపల్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని మున్సిపల్ శాఖ కోరింది. కోట్లల్లో నిధులు బదిలీలు జరగడంపై మున్సిపల్ శాఖ విచారణ కోరింది. నిబంధనలు పాటించకుండా ఎమ్ఏయూడీ నిర్వహణ సంస్థ ఎఫ్ఈఓకు రూ. 55కోట్ల చెల్లింపులు జరిగాయి. ఒప్పందంలో పేర్కొన్న అంశాలు పాటించకపోవడంతో ఫార్ములా ఈ రేసింగ్ సెషన్-10 రద్దు అయ్యింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే రూ.55 కోట్లు విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు జరిగాయి. కాగా.. గత ఏడాది ఫిబ్రవరి-11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. సీజన్-9 ఫార్ములా-ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చయింది. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30 కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్‌ఎండీఏ రూ. 20 కోట్లు ఖర్చు చేసింది. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్‌తో ఎంఏయూడీ 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్‌ఎండీఏ రూ. 55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది. ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండి.. ఖర్చంతా ప్రైవేటు సంస్థలైన గ్రీన్కో, ఫార్ములా-ఈనే భరించాల్సి ఉంది. కానీ.. గత సీజన్‌లో ప్రధాన భాగస్వామిగా ఉన్న గ్రీన్కో సంస్థను తొలగించి దానిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండేలా సీనియర్ ఐఏఎస్ ఒకరు సొంత నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అటు ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోకుండా, కనీసం ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆ ఉన్నతాధికారి ఈవెంట్ నిర్వహణకు హెచ్‌ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు ముందస్తు చెల్లింపులు చేశారు. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఎఫ్ఈవో ప్రకటించింది. అనంతరం 'సెషన్-10' రద్దయింది. ఫిబ్రవరి 10న ఈవెంట్ జరిగి ఉంటే హెచ్‌ఎండీఏపై రూ. 200 కోట్ల భారం పడేది. కానీ, ఇంతలో విషయం బయటపడడంతో ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఫార్ములా-ఈ రేసుపై చట్టవిరుద్ధంగా నిర్ణయం తీసుకున్న అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు కూడా జారీ చేశారు. ఇదిలాఉండగా.. ఈ రేసింగ్‌లో నిధుల గోల్‌మాల్ అంశంపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది.

# లోక్‌పాల్ ఏర్పాటు..

## దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతిపత్తి

**దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి.**

గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్ధత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మీ సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి.




రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమ–ర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగిం చుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదేశీ–యుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడింది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారనుకున్నా.. ఉండలేక పోతున్నారు.

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

- పలు రకాలుగా యంగ్ ఇండియా నమూనాలు
- సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు



**హైదరాబాద్, అక్టోబర్ 29 :** ఫ్యూచర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ,రహదారుల నిర్మణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని నిర్మాణానికి మెగా సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. ఈ క్రమంలో ఇక పనులు కూడా వేగం పుంజుకోనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని రూపొందించారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మెగా కంపెనీ రావడంతో నిర్మాణాలకు సంబంధించి పలు నమూనాలను సర్కారు తయారు చేయించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశంలో అందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా ఆర్కిటెక్ట్ ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మేఘా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. నవంబరు 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా కంపెనీ ఇటీవలే రూ.200 కోట్ల విరాళం అందించింది. అదానీ కంపెనీ సైతం రూ.100 కోట్ల విరాళం అందజేసింది. వీటితోపాటు వివిధ కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యం, విరాళాల ద్వారా సమీకరించిన నిధులతో కార్పస్ ఫండ్‌ను ప్రభుత్వం జమ చేస్తోంది. వీటితో యూనివర్సిటీ నిర్వహణకు భవిష్యత్తులో ఆర్థికపరమైన ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని యూనివర్సిటీ స్థలంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తోపాటు.. అకడమిక్ బ్లాక్, వర్క్ షాప్‌లు, బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి గృహాలు, డైనింగ్ హాల్, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. వీటితోపాటు ఆడిటోరియం, లైబ్రరీ, సువిశాల మైదానం, పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లు రూపొందించారు. సువిశాల ప్రాంగణంలో ఎక్కువ ఖాళీ స్థలం, పచ్చదనం ఉండేలా నమూనాలు తయారు చేయించారు. ఆరు వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, వసతి సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌లో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు.వీటితోపాటు విద్యుత్తు వినియోగం తగ్గించేలా.. ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి, వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లు రూపొందించారు. స్కిల్స్ యూనివర్సిటీకి శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేందుకు వీలుగా కొత్త రహదారి నిర్మించాలని టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏ, రహదారులు భవనాల శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) ఎగ్జిట్ 13 రావిర్యాల నుంచి కొంగరకలాన్ మీదుగా మీర్‌ఖాన్‌పేట్.. అక్కడి నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్ రింగ్‌రోడ్‌ని అనుసంధానం చేస్తూ 40 కిలోమీటర్ల రహదారిని అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ రహదారిని ఓఆర్ఆర్‌లా 200 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకూ ఉన్న మార్గంలో కొన్ని గ్రామాల నుంచి ఈ రహదారి వెళ్లనుండగా.. భూసేకరణపై రెవెన్యూ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా ఫ్యూటచర్ సిటీలో ఈ వర్సిటీ కీలకం కానుంది.

# రిల్స్ చేస్తుండగా.. ఒక్కసారిగా దూసుకొచ్చిన రైలు

### బాలుడిని ఢీకొట్టిన రైలు.. తీవ్ర గాయాలు




**ఢాకా, అక్టోబర్ 29 :** సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం నేటి యువత పాకులాట రోజురోజుకీ హద్దులు దాటుతుంది. అనేక మంది ప్రమాదకరంగా రీల్స్ చేస్తూ ప్రాణాలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఇలాంటి మరో సంఘటన వెలుగులోకి వచ్చింది. కొందరు అబ్బాయిలు రైలు పట్టాల వద్ద టిక్ టాక్ రీల్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే వెనుక వేగంగా వస్తున్న రన్నింట్ ట్రైన్‌తో వీరు వీడియో చిత్రించాలని అనుకున్నారు. కానీ అంతలో అనుకోని ప్రమాదం చోటు చేసుకుంది. వీరి వెనుక వేగంగా వచ్చిన రైలు వారిలో ఓ బాలుడిని బలంగా ఢీ కొట్టింది. ఇందుకు సంబంధించిన భయానక వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ షాకింగ్ ఘటన పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లోని రంగ్‌పూర్‌లో చోటు చేసుకుంది. బంగ్లాదేశ్‌లోని రంగ్‌పూర్‌లోని షింగిమారి రైల్వే బ్రిడ్జి వద్ద టిక్‌టాక్ వీడియో రికార్డ్ చేసేందుకు కొందరు అబ్బాయిలు చేరుకున్నారు. వారందరి వయసు 16 యేళ్లకు మించదు. అక్కడ పట్టాలపై రైలు రావడాన్ని గమనించి వీడియో చిత్రీకరణ ప్రారంభించారు. ఈ క్రమంలో వారంతా రన్నింగ్ రైలుకు చాలా దగ్గరగా నిలబడి ఉన్నారు. వీడియోలో నలుగురు అబ్బాయిలు కెమెరా ముందు పోజులు ఇవ్వడం కనిపిస్తుంది. ఇంతలో వేగంగా వచ్చిన రైలు ఓ బాలుడిని బలంగాఢీ కొట్టింది. అయితే అదృష్టవశాత్తు తీవ్రంగా గాయపడిన బాలుడు ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. ఈ వీడియోలో సదరు పిల్లల నిర్లక్ష్య ప్రవర్తన స్పష్టంగా కనిపిస్తుంది.

## శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి 200 సీట్లే లక్ష్యం

### ఆ పార్టీ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్

**చెన్నై, అక్టోబర్ 29 :** రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి 200 నియోజకవర్గాల్లో ఘనవిజయం సాధించాలని, అదే తమ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పిలుపునిచ్చారు. తేనాంపేట డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయం కలైంజర్ అరంగంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జీల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనే దిశగా డీఎంకే సన్నాహాలను చేపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల పనులను నిర్వర్తించేందుకు గాను 234 నియోజకవర్గాలకు పార్టీ తరఫున పరిశీలకులను ఇటీవలే స్టాలిన్ నియమించారు.



## దీపావళి వేడుకలు

# అయోధ్య సిద్ధం

### సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్'

### లక్షలాది దీపాలు వెలిగించాలని నిర్ణయం

**అయోధ్య, అక్టోబర్ 29 :** దీపావళి వేడుకలకు పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరి స్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

# శిలాజ ఇంధనాలతో పెనుముప్పు

### గ్లోబల్ వార్మింగ్‌కు ఇదే కారణం

### ఆందోళనకరంగా ఢిల్లీ వాతావరణ కాలుష్యం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 :** శిలాజ ఇంధనాల పెరుగుదలతో ప్రపంచానికి పెనుముప్పు తప్పదని ఓ నివేదిక తేల్చింది. బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను విపరీతంగా వాడుతుండటంతో.. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతుందని.. దీంతో లక్షలాది మందిప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంది. దీనికి సంబంధించిన విపరీత పరిణామాల కారణంగా అనేక రకాల నష్టాలరు చవిచూస్తున్నాం. భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆ నివేదిక హెచ్చరించింది. ఒక్క భారత్‌లోనే 2 నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని ఓ నివేదిక ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ వంటి పలు సంస్థలకు చెందిన నిపుణులు ఈ నివేదనకు రూపొందించారు. ఈ శతాబ్దం చివరి నాటికి గ్లోబల్ వార్మింగ్ 2.7 డిగ్రీల సెల్సియస్ పెరగనుందని నివేదిక తెలిపింది. ఈ శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆ నివేదిక వెల్లడించింది. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలకు సూచించారు. శిలాజ ఇంధనాల పెరుగుదలతో ఆహార భద్రత, అంటు వ్యాధుల వ్యాప్తి, అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ సంక్షోభం, గాలి కాలుష్యం వంటివి పెరుగుతాయని హెచ్చరించింది. మరణాల రేటు కూడా గణనీయంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరించారు. శిలాజ ఇంధనాలకు రాయితీలు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే వినాశనం తప్పదని చెప్పారు. మరోవైపు ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ మరోసారి పెరిగింది. పూర్ కేటగిరి నుంచి వెరీ పూర్ కేటగిరికి చేరింది. దీంతో గాలిలో నాణ్యత తగ్గింది. దీపావళి తరువాత నుంచి ఎయిర్ క్వాలిటి తగ్గుతందని అధికారులు చెబుతున్నారు. పొల్యూషన్ కారకాలు వాతావరణంలో పెరిగి పోయాయని వాతావరణ శాఖ అధికారులు అన్నారు. దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, ఓఖ్లాఫేజ్ ? 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## కాంగ్రెస్ తోనే యువతకు ఉపాధి

● ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో : కాంగ్రెస్ ప్రభుత్వం తోనే యువతకు ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున దక్కుతాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం తేజ కన్వెన్షన్ లో నిర్వహించిన సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు బ్యాంకర్లతో పాటు అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు నియోజకవర్గంలోని యువత వీటిని సద్వినియోగం చేసుకొని స్వయంకృషితో ఎదగాలని కోరారు. యువత చెడు మార్గంలో పయనించకుండా వ్యాపారాలపై దృష్టి సారించాలని కోరారు. నియోజకవర్గం లో విద్యా వైద్యం ఉపాధి రంగాలపై దృష్టి సారించడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.."



## సర్వే వివరాలు గోప్యంగా ఉంచాలి

● శిక్షణలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

వారధి న్యూస్, మహబూబ్ నగర్: జిల్లాలో నవంబర్ 6 నుండి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు కుల సర్వే) ను పకడ్బందీగా,ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించేలా ఎన్యుమరేటర్ లు,సూపర్ వైజర్ లకు శిక్షణ నివ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను రేపు మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు , సూపర్ వైజర్ లకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు. సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు లు,డి.అర్..ఓ కె.వి.వి.రవి కుమార్,మండల కో ఆర్డినేటర్లు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మొదటిరోజు 96 మంది టీచర్ల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన

● డిఇఓ గోవిందరాజుల

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు జిల్లాలో 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ కలిగిన 116 టీచర్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ప్రక్రియలను మంగళవారం ప్రారంభించగా 96 మంది ఉపాధ్యాయులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకున్నారని తెలిపారు. మరో 20 మంది ఉపాధ్యాయులు హాజరు కావలసి ఉందని, బుధవారం డీఈఓ కార్యాలయంలో వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు.వెరిఫికేషన్ జాబితాను రాష్ట్ర విద్యాశాఖకు చేరవేయడం జరుగుతుందని, రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని గోవిందరాజులు తెలిపారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

● నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ
● సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి
● సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు. రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావులి మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను వెరిఫై చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ లు శివేంధ్ర ప్రతాప్,మోహన్ రావు లు, జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, సి పి ఓ రవీందర్, డి.పి.ఓ పార్థ సారథి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

● దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి
● జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దీపావళి పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్ దీపావళి పండగ సందర్భంగా బాణాసంచా విక్రయాల విషయంలో పలు ముఖ్యమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అనుమతులు పొందిన బాణాసంచా దుకాణాలు మాత్రమే కార్యకలాపాలు కొనసాగించాలిబీ లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్పీ మార్గదర్శకాలు:

1. అనుమతి తీసుకోవడం తప్పనిసరి: బాణాసంచా విక్రయదారులు తమ దుకాణాలకు పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్ మరియు ఇతర సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందడం తప్పనిసరి. అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహించడం చట్టప్రకారం దోషకార్యం కింద పరిగణించబడుతుంది.

2. భద్రతా ప్రమాణాలు పాటించాలి: బాణాసంచా దుకాణాలు స్థానిక అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఇమర్జెన్సీ గ్యాంగ్ వేలు మరియు ఇతర భద్రతా సౌకర్యాలను కలిగి ఉండాలి.

3. నిఘా: దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకుని బాణాసంచా తయారీ, నిల్వ, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. అనుమతులు లేని లేదా భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

4. పట్టణ, గ్రామాలపై ప్రత్యేక దృష్టి: మహబూబ్ నగర్ పట్టణ పరిసర ప్రాంతాలు మరియు గ్రామాల్లో ఉన్న బాణాసంచా విక్రయ దుకాణాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. అక్కడ అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

5. ప్రజలకు విజ్ఞప్తి: ప్రజలు కూడా భద్రతా ప్రమాణాలను పాటించడానికి కట్టుబడి ఉండాలని, పిల్లల జాగ్రత్త తీసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. పటాకులు కాల్చేటప్పుడు అవగాహనతో వ్యవహరించాలని, అగ్ని ప్రమాదాల ప్రమాదం ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు.

6. అగ్నిమాపక సేవలు అందుబాటులో: దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరిగితే తక్షణమే సమీప అగ్నిమాపక కేంద్రాలను సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. బాణాసంచా విక్రయాలపై ఉన్న చట్టపరమైన నిబంధనలు పాటించకపోతే, అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు జరిపితే ప్రేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తప్పవు. అని ప్రజల భద్రత మా ప్రధాన కర్తవ్యం కాబట్టి అందరూ దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను" అని ఎస్పీ స్పష్టం చేశారు.



## అధిక మద్యం తాగిన వ్యక్తికి జరిమానా, జైలు శిక్ష

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : అధిక మొత్తం మద్యం సేవించినందుకు న్యాయమూర్తి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించారు , ఇటీవల %×% టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతుంటే 1 టౌన్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా పట్టుకున్నారు. పరీక్షలో సదరు వాహనదారుడికి 315 శాతం హల్కహల్ సేవించినట్లు వచ్చింది. దీంతో మంగళవారం ప్రత్యేక జ్యుడీషియల్ కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి శశిధర్ వాహనదారుడికి రూ.2 వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినారు. దీంతో వాహనదారుడిని పోలీసులు జిల్లా జైలుకు తరలించారు.



### ఏఐటియుసి105వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయండి

వారధి న్యూస్, బిజినపల్లి : మండల పరిధిలోని వసంతపూర్ గ్రామంలో అక్టోబర్ 31న ఏఐటియుసి 105వ వార్షికోత్సవం వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపా గా శ్రీనివాసులు పిలుపునిచ్చారు. 1920లో స్థాపించబడిన ఏఐటియుసి అప్పటి నుంచి నేటి వరకు కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించింది. వివిధ రంగాలలో పనిచేసే కార్మికులకు 12 గంటల పని సమయాన్ని 8 గంటలకు తగ్గించే విధానానికి ఏఐటియుసి పోరాడింది. ప్రపంచ కార్మికులారా, పోరాటం చేస్తే కేవలం బానిస సంకెళ్లు మాత్రమే విడిపోతాయి, కానీ ఉపాధి, కూడు గుడ్డ, సమాన వేతనాలు కోసం కూడా ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో జక్క మల్లయ్య, ఆంజనేయులు, ప్రకాష్, రాములు, రాజు, వెంకటయ్య, బలరాం, ఉషన్న, నాగమ్మ, వెంకటమ్మ, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.



### ఇంజనీరింగ్ మరియు లా కళాశాల మంజూరు పట్ల హర్షం

● ఏఐఎస్ఎఫ్ నాయకులు.

వారధి న్యూస్, మహబూబ్ నగర్: పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాల మంజూరు చేయించినటువంటీ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి నాయకులు ప్రత్యేక అభినందన తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో యూనివర్సిటీ పరిధిలోకి మరిన్ని కోర్సులను తెచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గారికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు డి రాము ,రాష్ట్ర సహాయ కార్యదర్శి సిరాజు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రాజశేఖర్, లక్ష్మణ్ యూనివర్సిటీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, శేఖర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## పనిచేయని సిబ్బందిపై సమగ్ర విచారణ చేపట్టాలి

– కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డిమాండ్

వారధి, న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: నాగర్ కర్నూల్ జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ లో కెవిపిఎస్ ప్రతినిధి బృందం పనిచేయని సిబ్బందిపై సమగ్ర విచారణ చేపట్టాలని తాడూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది సి హెచ్ ఓ .పిహెచ్ఎన్ .కంప్యూటర్ ఉద్యోగస్తులు పనిచేయకుండా ఆసుపత్రికి రాకుండా హైదరాబాద్ లో నివాసము నల్గొండలో నివాసము అంటూ కంప్యూటర్ ఆపరేటర్ డ్యూటీ చేయకుండా హాజరైసుకొని జీతాలు తీసుకుంటున్న సిబ్బంది పైన చర్య తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలకు సేవ చేయవలసిన ఉద్యోగస్తులు సేవ చేయకుండా నిధులకు హాజరు కాకుండా తమ సొంత పనులు చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగం లో పనిచేయకుండా హాజరు వేసుకొని జీతాలు తీసుకుంటున్న సిబ్బందిపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా డిఎంహెచ్క్ ఓ తాడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ కూడా కావడంలేదని ఆస్పత్రిలో మందులు లేవని ఆస్పత్రిలో లైట్లు ఫ్యాన్లు సరిగా లేవని పై స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల కిందిస్థాయి సిబ్బంది వచ్చినట్టు రానట్టు సిబ్బంది ప్రజలకు సేవ చేయకుండా విధులకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టైం పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మంచాల కృష్ణ మహేష్ ఉమెన్ రైస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుట్ర బాలు చంద్రయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు సేవించి డిగ్రీ విద్యార్థి అనిల్ మృతి



వారధి న్యూస్ , నాగర్ కర్నూలు బ్యూరో : నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం కొండనాగుల గ్రామానికి చెందిన డిగ్రీ చదువుతున్న ఒక యువకుడు కల్తీ కల్లుకు బానిసై మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. తద్వారా కోపోగ్రస్తులైన గ్రామస్తులు ఆగ్రహం తో కల్లు దుకాణాన్ని ధ్వంసం చేశారు. గ్రామస్తులు కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొండనాగుల గ్రామానికి చెందిన అనిల్ (23) అనే యువకుడు హైదరాబాద్ లో ఉంటూ డిగ్రీ విద్యాభ్యాసం చేస్తున్నాడని, దసరా సెలవుల్లో స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామంలో విక్రయించే కల్లు సేవించి దానికి బానిస అయ్యాడని సోమవారం సాయంత్రం కూడా కల్లు దుకాణం వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని, అతడిని గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ యువకుడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతదేహాన్ని కల్లు దుకాణం ముందు ఉంచి ఆందోళన చేపట్టి కోపంతో ఆ కల్లు దుకాణాన్ని ధ్వంసం చేశారు. దీంతో గ్రామంలో కొద్ది గంటలు గందరగోళ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న అచ్చంపేట సీఐ రవీందర్ ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కల్తీకల్లు పై సంబంధిత శాఖకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలే గ్రామంలో కల్తీకల్లు మరింత విచ్చలవిడిగా అమ్ముతున్నారని దానిని అరికట్టాలని అచ్చంపేట ఎక్సైజ్ శాఖ పోలీసులకు చెప్పిన పెడచెవిన పెట్టారని, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి దృష్టికి కూడా తీసుకెళ్లామని అయినా సంబంధిత శాఖ అధికారులు ఎవరూ స్పందించలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్తీకల్లు నివారణ చేసే విషయంలో ఎక్సైజ్ శాఖ పూర్తిగా విఫలం చెందిందని వారి నిర్లక్ష్యం మూలంగానే యువకుడు మృతి చెందాడని, ఇతనితో పాటు ఉన్న మరో యువకుడు కూడా ఇప్పటివరకు జాడ లేదని ఏమయ్యాడో తెలియని పరిస్థితిలో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రాణం ఖరీదు రూ. 3.5 లక్షలు. కల్తీ కల్లు సేవించి మృతి చెందిన యువకుడు అనిల్ ప్రాణం ఖరీదు రూ. 3.5 లక్షలు కల్లు యజమాని ఇచ్చేలా ఒక తీర్మానానికి వచ్చినట్లు సమాచారం. భయానా రూపంలో రూ. 50 వేలు బాధితుల కుటుంబానికి చెల్లించి కొంత వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ కేసులు కాకుండా అతి సులువుగా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని గ్రామంలో జోరుగా చర్చ జరుగుతోంది. బాధిత కుటుంబానికి నష్టపరిహారం తో పాటు కల్తీకల్లు విక్రయాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కల్తీ కల్లు సేవించి మృతి చెందిన అనిల్ సంఘటనపై అచ్చంపేట సీఐ రవీందర్ వివరణ : కల్తీ కల్లు సేవించి మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారని, వారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తప్పక చర్యలు తీసుకుంటామన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

- **సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికే మోడల్ గా నిలుస్తుంది**
- **తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో: తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు , మల్లు భట్టి విక్రమార్క మధిర నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై పలు సూచనలు సలహాలను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అందజేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, మల్లు బట్టి విక్రమార్క, వివిధ జిల్లాల నుండి రాష్ట్ర మంత్రులు, హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు నిర్వహిస్తున్న సర్వే దేశ చరిత్రలో నిలిచే విధంగా, దేశంలోనే ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ సర్వే దేశానికే ఆదర్శం కాబోతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... అత్యంత ప్రతిష్టాత్మకంగా సేకరిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజల నుంచి సేకరించిన ప్రతి సమాచారాన్ని పకడ్బందీగా డేటా ఎంట్రీ చేయించేందుకు అధికారులు





ప్రత్యేక పర్యవేక్షణ అధికారులను నియమిందాలని మంత్రి సూచిందారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి జరగాలనే లక్ష్యంతోనే పేద ప్రజల వివరాలను సేకరిస్తున్నారని, వివరాల సేకరణ, నమోదు ప్రక్రియలు అధికారులు అత్యంత జాగ్రత్తగా పొందుపరచాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్యా ఉద్యోగ వివరాల స్థితిగతులను కుటుంబ యజమాని అందించిన వివరాల నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశిందారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మండల స్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను ఈరోజు నిర్వహించడం జరిగిందని, జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ కు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిగా జిల్లాస్థాయి అదికారిని నియమించడం జరిగిందని శాంతి కుమారి తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

- **నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు గణన అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ప్రధాన శిక్షకుడు డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. సర్వే సేకరణకు మండల, గ్రామ స్థాయిలో ప్రణాళికలు రూపొందించి, ప్రతి ఇంటి సమగ్ర వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి సరైన వివరాలను రోజువారీగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మండలానికి గ్రామానికి కేటాయించిన కోడ్ లను జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కుటుంబ వివరాలు కొన్ని కోడ్ సంఖ్యలో రాయాల్సి ఉంటుందని, ప్రతి అంశం యొక్క కోడ్ ను స్పష్టంగా అర్థం చేసుకొని నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేస్తూ సర్వే ప్రక్రియ లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని





సూచించారు. తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వే లో పాల్గొననున్న ఎన్యూమరేటర్లుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బుధవారం(రేపు) ప్రతి మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లకు పూర్తి అవగాహన కలిగించాలని నవంబర్ 1, 2 తేదీలలో ఇంటింటికి స్టిక్కర్ అతికించే కార్యక్రమం పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కుటుంబ యజమాని పేరును కుటుంబ సభ్యులు వెల్లడించిన వారి పేరును మాత్రమే ఇంటి యజమానిగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లును సిద్ధం చేయాలని తెలిపారు.




## కొడంగల్‌లో గిరిజన పాఠశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నేతలు

- **వారం రోజుల నుండి నీళ్లు తదితర సమస్యలు ఎదుర్కొంటున్నామని విద్యార్థుల ఆవేదన**
- **గిరిజన గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి.**
- **ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇంచార్జ్ ఆకాష్ డిమాండ్**

వారధి న్యూస్, షాద్ నగర్ : గిరిజన గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు విద్యార్థుల ఆరోగ్యంపై మరియు విద్యపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇంచార్జ్ ఆకాష్ అన్నారు. కొడంగల్ పాఠశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నేతలు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారితో మాట్లాడారు. విద్యార్థులు తాగునీరు లేకపోవడం, మరుగుదొడ్లు శుభ్రం చేయకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వారం రోజులుగా ఈ పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి మౌలిక వసతుల లోపం 600 మంది విద్యార్థుల హాస్టల్లోనే ఇలా ఉంటే, రాష్ట్రంలోని ఇతర హాస్టల్స్‌లో పరిస్థితి ఎలా ఉంటుందని ప్రభుత్వంపై విమర్శించారు . సీఎం సొంత నియోజకవర్గంలోనే సమస్యలు ఇలా ఉంటే, ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని, తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని ఆకాష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడడం కోసం మౌలిక సదుపాయాలు మెరుగుపరచి, ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆకాష్ ప్రభుత్వాన్ని కోరారు.



## బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వారధి న్యూస్, జడ్చర్ల: స్థానిక డా. బి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డా. సుకన్య మాట్లాడుతూ కళాశాలలో గ్రేడ్ సాధించడానికి పూర్వ విద్యార్థుల సహకారం కీలకమైందని, ఇంకా కలకాలం సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పాలాది రామమోహన్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం ప్రతి అంశంలో పూర్వ విద్యార్థులు తమదైన శైలిలో సహకరిస్తున్నారని, ఇక ముందూ సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలియజేశారు. మొదటి బ్యాచ్ నుండి ఇటీవల చదువుకున్న విద్యార్థులు కూడా ఈ సమ్మేళనానికి హాజరై తమ అనుబంధాన్ని పునరుద్ధరించు కున్నారు. ఈ కార్యక్రమంలో డా. నర్మద, డా. సదాశివయ్య, అలుమ్ని ప్రెసిడెంట్ పాలాది రామమోహన్, సెక్రటరీ బాద్మి రవిశంకర్, ట్రెజరర్ దత్తుకుమార్, మొదటి బ్యాచ్ విద్యార్థి జంగయ్య, కళాశాల అలుమ్ని కమిటీ సభ్యులు పుష్పలత, వెంకటరెడ్డి, నరసింహారావు, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక







# కాంగ్రెస్ విధానాలపై హరీష్ ఆగ్రహం





**రైతాంగ ప్రజా నిరసనలో హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లాలో జరిగిన రైతాంగ ప్రజా నిరసన సభ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఈ సభలో బి.ఆర్.ఎస్. నేత, మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వాస్తవానికి ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు పాల్గొని తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## రైతులకు హామీలు.. వాస్తవంలో మాత్రం మోసం:

హరీష్ రావు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన రుణమాఫీ, మద్దతు ధర, రైతుబంధు వంటి హామీలను అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టపోయారని ఆరోపించారు. "ఎకరాకు 7500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని ప్రశ్నించారు. ఈ పథకాల అమలు కాకపోవడంతో రైతులు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయారని, పింఛన్లు, రైతు భరోసా వంటి పథకాలు కూడా రద్దు చేయడం వారికి మరింత నిరాశను కలిగించిందని అన్నారు.

## వనపర్తి అభివృద్ధి కోసం నిరంజన్ రెడ్డి కృషి:

హరీష్ రావు వనపర్తి అభివృద్ధి కోసం బి.ఆర్.ఎస్. నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన కృషిని ప్రశంసించారు. వలసలు ఎక్కువగా ఉన్న వనపర్తి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో ఆయన గొప్ప పాత్ర పోషించారని, విద్య, నీటిపారుదల వంటి రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించారని కొనియాడారు.



## డాక్టర్ అంబేద్కర్ చౌక్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ:

డాక్టర్ అంబేద్కర్ చౌక్ నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ భారీ స్పందనతో సాగింది. ఈ ర్యాలీతో ప్రజలలో ఆందోళన ఇంకా ఉ త్తేజం నింపబడింది. హరీష్ రావు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో చేసిన మోసాన్ని వదిలిపెట్టేది లేదు," అని అన్నారు. ఈ మాటలు ప్రజలలో ఉద్వేగాన్ని రేకెత్తించాయి.




## రైతుల సమస్యలు మరియు ప్రభుత్వ వైఫల్యాలు:

సమావేశంలో రైతులు తమ సమస్యలను హృదయపూర్వకంగా వివరించారు. రుణ మాఫీ అమలు కాకపోవడం, మద్దతు ధర అందకపోవడం, రైతు భీమా లేకపోవడం వంటి సమస్యలతో వారు బాధపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని, ఇది వారికి తీరని నష్టం కలిగిస్తోందని రైతులు విమర్శించారు.

## కాంగ్రెస్ నాయకులపై తీవ్ర విమర్శలు:

రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని హరీష్ రావు వ్యాఖ్యానించారు. ప్రజలకు హామీ ఇచ్చిన పింఛన్లు, వృద్ధులకు సాయం, మహిళలకు ఆర్థిక సహాయం వంటి అంశాలు అమలు కాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని అన్నారు.

## సమావేశానికి ప్రజల అద్భుత స్పందన:

ఈ రైతాంగ నిరసన సభ ప్రజలలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బి.ఆర్.ఎస్. శ్రేణులు ఈ సభలో తమ సంఘీభావాన్ని తెలుపుతూ హర్షధ్వానాలతో గర్జించారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
Public Voice
స్పందన

# విద్య వైద్యానికి.. పెద్దపీట

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పిల్లల తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి : మంత్రి
- తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్ల పంపిణీ



**ఖమ్మం, తిరుమలాయపాలెం :** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్య, వైద్యంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధికి చర్యలు చేపడుతుం దని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టపడితే ఫలితం ఉంటుందని, కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని పిల్లలు తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశా లలు మారాలని ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు. ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు. విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం పాఠశాలల్లో ఉపాధ్యా యుల కొరత ఉండకూడదని 10 వేల మందిని ఉపాధ్యాయులు గా నియామకం చేసిందన్నారు. ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగి ఉంటుందని విద్యా ర్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు. మహేంద్రాని చైర్మన్‌గా నియమించు కొని మధిర హుజురాబాద్ ఆదిలాబాద్ లల్లో బ్రాంచులు ఏర్పాటు



చేసుకుంటున్నట్లు రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుం డా మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు. నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు.

## అన్ని పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు

కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8, 9, 10, ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలిక 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదని, ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంచి ఫ్యాకల్టీ మెరుగైన బోధనతో సేవలందించి విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయకుమారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వారం రోజులు రైల్వే గేటు బంద్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 29:** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రైల్వే గేటు 7 రోజులు మూసి వేయనున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. నవంబర్ 1 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు మూసి వేయనున్నట్లు తెలిపారు. గేట్ నంబర్ 57 రైల్వే నిర్మాణ పనుల కోసం మూసి వేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు రైల్వే శాఖ అధికారులకు సహకరించాలని వారు కోరారు.



## పాల్వాయి రమేష్ మృతి పార్టీకి తీరని లోటు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు

**హుజుర్ నగర్, అక్టోబర్ 29 :** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి రమేష్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ నల్లగొండ పార్లమెంటు కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి రాష్ట్ర పార్టీ నాయకులు నెల్లూరి దుర్గాప్రసాద్ హుజూర్నగర్ నియోజకవర్గ కన్వీనర్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ లు అన్నారు రమేష్ మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని రమేష్ సేవలను కొనియాడారు రమేష్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్ మువ్వ అరుణ్ కుమార్ దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ వస్కుల కృష్ణయ్య నేరేడుచర్ల పట్టణ మండల పార్టీ కన్వీనర్లు పోనుగోటి జంగయ్య ఇంజమూరి వెంకటయ్య గరిడేపల్లి మండల పార్టీ కన్వీనర్ కీసరి నాగయ్య ముదిరాజ్ పాలకీడు మండల పార్టీ కన్వీనర్ పొదిల్లా అమరయ్య చింతలపాలెం మండల పార్టీ కన్వీనర్ మేకల రామారావు యాదవ్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బానోత్ వెంకట్రాంనాయక్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోజుపతి పార్లమెంటు నాయకులు పోలగాని సురేష్ గౌడ్ బీసీ సెల్ పార్లమెంట్ నాయకులు బెల్లంకొండ రామ జోగి తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఎస్ కే అలీ హుజూర్నగర్ మండల నాయకులు నేలపట్ల అంజయ్య గౌడ్ హుజుర్నగర్ పట్టణ నాయకులు తమ్మిశెట్టి రాములు గరిడేపల్లి మండల నాయకులు గుండు వెంకటేశ్వర్లు గౌడ్ నల్లగొండ పట్టణ కన్వీనర్ గుండు వెంకటేశ్వర్లు మిర్యాలగూడెం నియోజకవర్గ నాయకులు అనంత రాములు మచ్చ సైదులు రాయిరాల నాగేందర్ ఇండ్ల గణేష్ అంజయ్య వెంకటేశ్వర్లు చిక్కుళ్ళ కనకయ్య పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంద గణేష్

**కరీంనగర్, అక్టోబర్ 29:** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ పీజీ కళాశాల ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు అనంతరం జిల్లా కార్యదర్శి సంద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం గత ప్రభుత్వం లాగానే విద్యార్థులను విస్మరిస్తుందని మండిపడ్డారు అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు వేలాది కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు గత పది రోజుల క్రితం స్వయానా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వారం రోజుల్లో విడుదల చేస్తామన్న హామీ ఏమైంది అని ప్రశ్నించారు గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందన్నారు విద్యార్థులకు స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మెస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులను విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు విద్యార్థులను విద్యారంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వాన్ని విద్యార్థిలోకం పాతాలోకానికి




తొక్కిందని అదే దారిలో పయస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దెదించేంత వరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయన్నారు ప్రభుత్వ పెద్దలు రాజకీయాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యార్థుల సంక్షేమానికి ఇవ్వడం లేదన్నారు ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ మంత్రి ఉన్నాడు తప్ప విద్యాశాఖకు మంత్రి లేరని ఎద్దేవా చేశారు స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు కళాశాలలను నడపలేమని చేతులెత్తేస్తున్నారని దీని ద్వారా విద్యార్థులు రోడ్డు మీదికి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు తక్షణమే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ను విడుదల చేయాలని విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో స్థానిక మంత్రి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అభిలాష్ ఉమామహేశ్వర గణేష్ జిల్లా సహాయ కార్యదర్శులు కుమారస్వామి సురేష్ కమిటీ సభ్యులు రఫీ మహేష్ ఆనంద్ లతో పాటు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**ముదిగొండ, అక్టోబర్ 29:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఖమ్మం రూరల్ పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ముదిగొండ సీఐ మురళీ మరియు ఎస్ఐ నరేష్ అభ్యర్థన మేరకు ముదిగొండ మండలం నుంచి వెళ్లి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ నందు రక్తదానం చేశారు ఖానాపురం మాజీ సర్పంచ్ భర్త మాలోజి గోవింద్ మరియు బొడ్డు సాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే పోలీసులు సామాజిక సేవలో భాగంగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ రక్త దానం చేయడం చేయించడం గొప్ప విషయమని రక్త దానం ప్రాణ దానంతో సమానమని వారు పేర్కొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన ప్రభుత్వ విప్

**మరిపెడ, అక్టోబర్ 29:** ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ మరిపెడ మండలంలోని మోడల్ మార్కెట్ లో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరిపెడ మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించి ల్యాబ్ వార్డ్లను తనిఖీ చేయడం జరిగింది. హాస్పిటల్లో ఉన్న బాధితులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు హాస్పిటల్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి



పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ గుగుల్ రవి గుండగాని వెంకన్న అఫ్జల్ దశ్రు నాయక్ యువ నాయకులు విజయ్ నాయక్ నరసింహారెడ్డి సురేష్ నాయక్ మాలోతు భీకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారికి సన్మానం

### ముఖ్యఅతిథిగా సింగరేణి ఏరియా జిఎం దేవేందర్

**మందమర్రి, అక్టోబర్ 29:** మందమర్రి ఏరియ స్థానిక ఎల్లందు క్లబ్ లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన మంగ ళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం లో ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి గా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ ఈనెల పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా ఉన్నతాధికారులు జ్ఞాపికను అంద జేసి శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మం దమర్రి ఏరియాకు చేసిన సేవలను కొని యాడారు.



ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం ఆర్.జి 3 ఏరియ రఘుపతి పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ జనరల్ మేనేజర్ కార్యాలయం అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రులతో ముఖాముఖి

### ముఖ్యతిథిగా అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి




**మందమర్రి,అక్టోబర్ 29:** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డాక్టర్ బి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మందమర్రి పట్టణ కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రుల ముఖాముఖి సమావేశం శ్రీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. రానున్న రోజుల్లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ రానున్నదని దానికనుంగా కొన్ని మార్పులనుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య లను పరిష్కరిస్తామన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల స్కాలర్షిప్ రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. రాష్ట్ర జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచి తంగా కోచింగ్ అందిస్తున్నామని నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పలువురు టీచర్స్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తవక్కల్ పాఠశాల కరస్పాండెంట్ అజీజ్ మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ సిద్దయ్య గ్రేస్ లిటిల్ ఆర్ట్స్ శ్యామ్ లతా నవోదయ సైనిక్ స్కూల్ లతా పలు విద్యాసంస్థల అధినేతలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
FEATURES ముచ్చట

# ఎప్పుడూ నడిస్తే ఆరోగ్యానికి మంచిది?




నడక మంచిదే.. ప్రతిరోజు కొద్దిసేపు నడవడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఫిట్ గా ఉంటారని ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని చెబుతున్నారు. సమయం అనుకూలాన్ని బట్టి కొందరు సాయంత్రం పూట నడిస్తే మరి కొందరు ఉదయం పూట నడుస్తూ ఉంటారు. అయితే ఈ రెండు సమయాల్లో ఏది మంచిది. అసలు ఏ సమయంలో నడిస్తే ఆరోగ్యానికి మంచి ప్రయోజనాలు అందుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ముందుగా ఉదయం నడక వల్ల కలిగే లాభాల విషయానికి వస్తే.. ఉదయం నిద్ర లేచిన తర్వాత మీ ఇంటి ఆవరణ ప్రాంతంలో లేదంటే రోడ్డుపై పార్కుల ప్రదేశంలో నడవడంతో పాటు చిన్నపాటి ఎక్సర్సైజులు చేయడం వల్ల శారీరక అలాగే మానసిక ప్రయోజనాలను పొందవచ్చు అని చెబుతున్నారు.నడక వల్ల పనుల్లో క్లారిటీ వస్తుంది. ఫోకస్ పెరుగుతుంది. మెటబాలీజం పెరిగి బరువు తగ్గుతారు. ఫ్యాట్? ఎనర్జీగా కన్వర్ట్ అవుతుంది. పార్క్? లలో లేదా చెట్ల మధ్య తిరిగితే ప్యూర్ ఆక్సీజన్ అందుతుంది. చేసే పనుల్లో క్రియేటివిటీ, ప్రొడెక్టివిటీ పెరుగుతుందని చెబుతున్నారు. ఇక సాయంత్రం నడక వల్ల కలిగే లాభాల విషయానికి వస్తే.. ఉదయం పనుల్తో సమయం కుదరదు అనుకున్న వాళ్లు సాయంత్రం హాయిగా నడవచ్చు. దీనివల్ల కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఒత్తిడి, యాంగ్జైటీ తగ్గుతుంది. అలాగే మంచిగా రిలాక్స్ అవుతారు. నిద్ర నాణ్యత కూడా పెరుగుతుంది. నిద్ర సమస్యలు ఉన్నవారికి ఇది మెరుగైన ఫలితాలు ఇస్తుంది. జీర్ణసమస్యలు దూరమై గట్ హెల్త్ మెరుగవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి ఉదయం లేదా సాయంత్రం ఈ రెండిరటిలో ఏ సమయం బెస్ట్ అన్న విషయానికి వస్తే..ఉదయం నడిచినా.. సాయంత్రం నడిచినా ఆరోగ్యానికి మంచి ప్రయోజనాలే అందుతాయి. కాబట్టి మీకు ఏ సమయం అనువుగా ఉంటుందో చూసుకోవాలి. అంతేకాకుండా వాతావరణం ఏ సమయంలో అనుకూలంగా ఉందో చూసుకుని వాక్ చేసుకుంటే ఇబ్బందులు ఉండవు. కాబట్టి వ్యక్తిగత సమయాలకు అనుగుణంగా దీనిని ప్లాన్ చేసుకోవచ్చు. అయితే కొందరు అదే పనిగా ఎక్కువ నడుస్తారు. అది మంచిది. ఒకవేళ మీరు వాక్ చేయాలనుకుంటే మొదటి రోజు ఎక్కువ నడిచేసి, తర్వాత తగ్గించడం కాకుండా, మీరు రోజూ ఒకటే దూరం వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలి. ఇది మీకు అలవాటు అయితే ఆ తర్వాత దూరాన్ని పెంచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



## కాళ్లపై ఈ మచ్చలు ఉన్నాయా..!

శరీరంలో ఎలాంటి మార్పులు వచ్చినా, ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు ఎటాక్ చేసినా ముందు వాటి లక్షణాలను బాడీపై చూపిస్తాయి. శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కాలేయం కూడా ఒకటి. బాడీలోని విష పదార్థాలను, మలినాలను బయటకు పంపడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. కాలేయం సరిగా పని చేయకపోతే శరీర ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది. కాలేయం దెబ్బతింటే ఆ లక్షణాలు పాదాల్లో కనిపిస్తాయట. వీటిని ప్రారంభ లక్షణాలుగా గుర్తించవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాలేయంలో ఏర్పడే పిత్తం మరీ మందంగా మారినప్పుడు పాదాల్లో దురదలు అనేవి ఎక్కువగా వస్తాయి. పాదాల్లో భరించలేనంతగా దురద పెట్టినప్పుడు.. రాత్రంతా చికాకు అనిపిస్తే వెంటనే వైద్యుల్ని సంప్రదించడం మేలు. అదే విధంగా పాదాలపై ఎరుపు, గోధుమ రంగు మచ్చలు కనిపిస్తే.. ఇందుకు ఫ్యాటీ లివర్, హైపటైటిస్ అనే వ్యాధితో బాధ పడుతున్నట్టే. కాలేయం సరిగా పనిచేయనప్పుడు శరీరంలోని వివిధ భాగాలపై ఇలా మచ్చలు కనిపిస్తాయట. కాళ్లలో గోళ్ల సమస్యలు వచ్చినప్పుడు.. బాగా పుచ్చిపోయినప్పుడు కూడా కాలేయం సమస్య ఉన్నట్టే. కాబట్టి ఒకసారి చెక్ చేసుకోవడం మేలు. అదే విధంగా పాదాల మడమల్లో ఎక్కువగా పగుళ్లు వచ్చినా.. అవి త్వరగా తగ్గకపోయినా.. వైద్యులతో సంప్రదించాలి.

## రోజూ ముఖానికి తేనె అప్లై చేస్తే ఎన్ని ప్రయోజనాలో..?



తేనె రుచిలో టేస్టీగా ఉండటమే కాకుండా.. మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. తేనెను ఉపయోగించి మనం జలుబు నుంచి గొంతు నొప్పి వరకు ఎన్నో సమస్యలను నయం చేసుకోవచ్చు. తేనె గాయాలను కూడా ఈజీగా నయం చేస్తుంది. అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రాత్రిపూట బాగా నిద్రపట్టేలా చేస్తుంది. అంతేకాదు.. తేనె కేవలం మన ఆరోగ్యానికి మాత్రమే కాదు.. చర్మానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. తేనెను ఎన్నో రకాల ఫేస్ మాస్క్ ల్లో ఉపయోగిస్తారు. తేనెకున్న ప్రత్యేకత ఏంటంటే.. దీన్ని రోజూ చర్మానికి ఉపయోగించొచ్చు. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీరాడికల్ డ్యామేజ్ నుంచి కాపాడుతాయి. ఇది చర్మాన్ని టైట్ గా, యవ్వనంగా ఉంచుతుంది. అలాగే వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేస్తుం ది. అలాగే ముఖాన్ని కాంతివంతంగా చేస్తుంది. తేనెలో యాంటీ ఆక్సిడెం ట్స్ మెండుగా ఉంటాయి. ఇది చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. తేనె ముఖానికి, మొత్తం చర్మానికి అప్లై చేయడం వల్ల డ్రై స్కిన్ సమస్య తొలగిపోతుంది. చర్మం నీరసంగా మారదు. అలాగే చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. లోపల ఉన్న కొత్త కణాలు బయటకు వచ్చి మీ చర్మం మెరిసేలా చేస్తుంది. తేనెలో ఉండే కొన్ని ఎంజైములు దీనిని నేచురల్ ఎక్స్ఫోలియేటర్ గా చేస్తాయి. తేనె మన చర్మంపై ఉండే బ్యాక్టీరియాను చాలా వరకు తగ్గిస్తుంది. దీంతో మొఖంపై మొటిమలు ఏర్పడే ప్రమాదం తగ్గుతుంది. మొటిమలతో బాధపడుతున్న వారికి తేనె మంచి మందులా పనిచేస్తుంది. మొటిమలకు తేనెను అప్లై చేయడం వల్ల మీ ముఖంపై ఉన్న దుమ్ము, దూళి తొలగిపోతాయి. దీంతో బ్యాక్టీరియా నుంచి మీ ముఖం



# దీపావళి రోజు నల్లనువ్వులతో దీపం వెలిగిస్తే ఏమవుతుంది?

దీపావళి పండుగ రోజు రకరకాల నూనెతో దీపారాధన చేస్తూ ఉంటారు. అందులో భాగంగానే కొందరు నల్ల నువ్వుల నూనెతో దీపారాధన చేస్తూ ఉంటారు. దీపావళి రోజు నువ్వుల నూనె దీపాన్ని వెలిగించడం వల్ల ఎలాంటి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఇందుకోసం దీపావళి రోజు ఉదయాన్నే నిద్ర లేచి తల స్నానం ఆచరించాలి. ఆ తర్వాత దేవుడి మందిరం దగ్గర కూర్చుని మూడు గుప్పెడల నల్ల నువ్వులు తెల్లటి వస్త్రంలో వేసి ముడివేయాలి. ముడి చివర ఎలా ఉండాలంటే దీపం వెలిగించే ఒత్తిలా ఉండాలి. ఆ చిన్న మూటను నువ్వుల నూనెలో నానబెట్టి పక్కన పెట్టేయాలి. దీపావళి రోజు సాయంత్రం లక్ష్మీపూజ అనంతరం దీపాలు వెలిగించే ముందుగా ఈ నువ్వుల దీపాన్ని ఇంటి బయటకు తీసుకెళ్లి వెలిగించి వెనక్కు తిరిగి చూడకుండా కాళ్లు కడుక్కుని ఇంట్లోకి వచ్చేయాలి. ఆ తర్వాత అమ్మవారికి నమస్కరించి స్వీట్ తీసుకుని ఇల్లంతా దీపాల వెలుగులతో నింపేయండి. ఈ దీపాన్ని బాణసంచా కాల్చడం పూర్తై లోపలకు వెళ్లేముందు కూడా వెలిగించవచ్చు. ఇంటి ప్రహరి బయట, అపార్ట్ మెంట్ వాసులైతే అపార్ట్ మెంట్ బయట వెలిగించడం మంచిది. ఇంటి ద్వారం దగ్గర, ఆవరణలో నల్ల నువ్వుల దీపం వెలిగించకూడాదట. వెలిగించే దీపం పూర్తిగా మాడి మసైపోవాలి అందుకే అందులో కర్పూరం ఏద్కైనా వేస్తే ఇంకా బాగా వెలుగుతుందని పండితులు చెబుతున్నారు. తద్వారా శని ప్రభావం తగ్గుతుందని పండితులు చెబుతున్నారు. అయితే దీపావళి రోజు నువ్వుల దీపాన్ని వెలిగించడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలగడంతో పాటు శని ప్రభావం తగ్గి ఆర్థిక ఇబ్బందులు ముఖం పడతాయని చెబుతున్నారు.

# దీపావళి రోజు కచ్చితంగా పూజించాల్సిన వస్తువు



దీపావళి పండుగ రోజు ప్రతి ఒక్కరూ లక్ష్మీదేవిని అలాగే మహాలక్ష్మి ఇంకొందరు శ్రీ విష్ణువుని పూజిస్తూ ఉంటారు. వీటి వీటితోపాటుగా ఇంకా చాలామంది దేవుళ్లను కూడా భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఉంటారు. లక్ష్మీదేవితో పాటు విఘ్నేశ్వరుని కూడా పూజిస్తూ ఉంటారు. అలాగే దీపావళి పండుగ రోజు రకరకాల వస్తువులను దానం చేస్తూ ఉంటారు. వీటన్నిటితో పాటుగా ఒక ముఖ్యమైన వస్తువు కూడా ఉంది అని, ఆ వస్తువుని తప్పనిసరిగా పూజించాలని దీపావళి రోజు కొనుగోలు చేయాలని పండితులు చెబుతున్నారు. ఇంతకీ ఆ వస్తువు ఏమిటి అన్న వివరాల్లోకి..అదే దక్షిణావర్తి శంఖం. దీపావళి సందర్భంగా ఈ శంఖం కొనుగోలు చేసి తీసుకొచ్చి పూజలో ఉంచి, అప్పటి నుంచి ప్రతి శుక్రవారం పూజించాలి చెబుతున్నారు పండితులు. సముద్రం నుంచి లభించే శంఖానికి పురాణాల్లో ఎంతో విశిష్టమైన స్థానం కూడా ఉంది. అందుకే శ్రీ మహాలక్ష్మితో పాటూ దీపావళి రోజు పూజలో ఈ శంఖాన్ని పూజిస్తే ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి సిరి సంపదలు కలుగుతాయట. ఈ దక్షిణావర్తి శంఖం ఇంట్లో ఉంటే ఆహారానికి కొదువ ఉండదట. అన్ని శంఖాల్లో దక్షిణావర్తి శంఖాన్ని ఎలా గుర్తించాలనే సందేహం రావవచ్చు. సాధారణంగా సముద్రంలో కనిపించే శంఖాలన్నీ ఎడమ రెక్కలు ఉంటాయి. అంటే ఉదరం ఎడమ వైపు తెరిచి ఉంటుంది. కానీ దక్షిణావర్తి శంఖ ఉదరం కుడి వైపు ఉంటుంది. ఈ శంఖం మనకు బయట పూజ స్టోర్లలో తప్పకుండా లభిస్తూ ఉంటుంది. అయితే దీపావళి రోజు ఈ దక్షిణావర్తి శంఖాన్ని తీసుకొచ్చి పూజించడం శుభప్రదంగా భావిస్తారు. అయితే వీటిని ఇంట్లో ఉంచి నిత్యం పూజించాలంటే కొన్ని నియమాలు కూడా ఉన్నాయట. ఎరుపురంగు వస్త్రాన్ని పరిచి దక్షిణావర్తి శంఖంలో గంగాజలం నింపి దానిపై ఉంచాలి. ఒక రోజంతా గంగాజలం తోనే ఉంచాలి. తర్వాత ఓం శ్రీ లక్ష్మీ బేతా%ఎ%ట్న నమః' అనే మంత్రాన్ని జపించి,మరుసటి రోజు గంగా జలాన్ని తీసేసి ఎర్రటి గుడ్డలో చుట్టి ఉంచాలి. ప్రతి శుక్రవారం పూజ చేయాలి. ఎవరి ఇంట్లో అయితే దక్షిణావర్తి శంఖం ఉంటే వారిపై శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం ఉంటుందట. ఆర్థిక సంక్షోభాలు ఒక్కొక్కటిగా తొలగిపోతాయి. శంఖం శబ్దం వల్ల ఇంట్లో ఉన్న నెగిటివ్ ఎనర్జీ తొలగిపోతుందట. అలాగే ఈ దక్షిణావర్తి శంఖాన్ని నైరుతి దిశలో ఉంచడం వల్ల ఐశ్వర్యానికి లోటుండదట. ప్రాచీన భారతీయ సంస్కృతిలో శంఖానికి ప్రత్యేక స్థానం ఉందని, అందుకే ఆలయాల్లో హారతి ఇచ్చే సమయంలో శంకాన్ని ఊదుతూ ఉంటారు.

# ఆత్మహత్యకు సోమవారంతో సంబంధం ఏమిటి?

ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019 సంవత్సరానికి సంబంధించిన ఒక డేటాను విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఏటా 70 లక్షల మందికి పైగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అందులో పేర్కొంది. ఇలా ఆత్మహత్య చేసుకుంటున్న వారిలో భారీ సంఖ్యలో య-ువత కూడా ఉన్నారు. డిప్రెషన్ (మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం) ఆత్మహత్యలకు ప్రధాన కారణం. ఒక వ్యక్తి తన జీవితంలో ఏమీ మిగలదని అనుకోవడం ప్రారంభించినప్పుడు ఆత్మహత్య చేసుకుంటాడు. డిప్రెషన్ సమయంలో ఆత్మహత్య ఆలోచనలు తలెత్తుతాయి. వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటాడు. ఆత్మహత్య ఆలోచనలు ఎప్పుడైనా రావచ్చని సాధారణంగా నమ్ముతారు. అయితే మానసిక ఆరోగ్యం, ఆలోచనలపై ఇప్పుడు ఒక పరిశోధన జరిగింది. అందులో సోమవారం ఆత్మహత్య చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పబడిరది. దీవీజీ అనే మెడికల్ జర్నల్లో ప్రచురించబడిన పరిశోధనలో ఈ వాదన జరిగింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా జరిగిన ఆత్మహత్యల ప్రపంచ విశ్లేషణ ప్రకారం వారంలోని ఇతర రోజుల కంటే సోమవారం రోజునే ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. మెడికల్ జర్నల్ %దీవీజీ%లో ప్రచురించబడిన ఈ పరిశోధనలో 1971 నుంచి 2019 మధ్య 26 దేశాలలో 1.7 మిలియన్ల ఆత్మహత్యలపై విశ్లేషించింది. ఈ పరిశోధనలో అమెరికన్, ఆసియా, ఐరోపా దేశాలలో జరిగిన ఆత్మహత్యల డేటాను ఐరోపా దేశాలైన చెక్ రిపబ్లిక్, ఎస్టోనియా, ఫిన్లాండ్, జర్మనీ, ఇటలీ, రొమేనియా, స్పెయిన్, స్విట్జర్లాండ్, యునైటెడ్ కింగ్డమ్ అధ్యయనంలో చేర్చారు. ఈ దేశాల్లో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తులు.. ప్రాణత్యాగం చేయాలనే ఆలోచన సోమవారం ఎక్కువగా ఉంటాయనే.. వాదన తెరపైకి వచ్చింది. ఖఖలోని నాటింగ్హామ్ విశ్వవిద్యాలయంలో సోషల్ సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మా ఓషీయా మాట్లాడుతూ.. సోమవారం ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఎక్కువగా ఉందని పరిశోధనలో స్పష్టంగా తెలియలేదని.. అయితే సోమవారం పని ఒత్తిడి, సెలవుల తర్వాత తిరిగి పని చేయడం వంటి కారణాలు సెలవు దినం తర్వాత ఆత్మహత్య ఆలోచనలకు కారణం కావచ్చని చెప్పారు.ప్రొఫెసర్ బ్రియాన్ ఓషీయా మాట్లాడుతూ.. శుక్రవారం ప్రజలు మంచి మూడ్లో ఉంటారని.. వారాంతం కోసం ఎదురుచూస్తారని శని, ఆదివారాలు సెలవులు కనుక కుటుంబ సభ్యులను కలుస్తారని సంతోషంగా గడుపుతారని.. అయితే సోమవారం పని ఒత్తిడి, భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతారని చెప్పారు. ఇది ఆత్మహత్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రొఫెసర్ బ్రియాన్ ఆత్మహత్య ఆలోచనలు కొన్ని కారణాల వల్ల మానసిక ఆరోగ్యం ఇప్పటికే చెడుగా ఉన్నవారిలో ఎక్కువగా కనిపిస్తాయి. అయితే దీనిపై పరిశోధనలు చేసి వివిధ దేశాల సామాజిక సాంస్కృతిక అంశాలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## మరోసారి 80 వేలు దాటిన గోల్డ్ రేట్స్!



దీపావళి పండగ దగ్గరికి వస్తోన్న నేపథ్యంలో మహిళలకు బులియన్ మార్కెట్ షాక్ ఇచ్చింది. నిన్న పసిడి ధరలు భారీగా తగ్గగా.. నేడు అంతకు మించి అన్నట్లుగా పెరిగాయి. నిన్న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.450 తగ్గితే.. నేడు రూ.600 పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాములపై రూ.490 తగ్గితే.. రూ.650 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో మంగళ వారం (అక్టోబర్ 29) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,750గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.80,450గా ఉంది. హైదరాబా ద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,750గా నమోదవగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.80, 450గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. చెన్నై, ముంబై, బెంగళూరు, కోల్‌కతా, కేరళ, పూణేలలో 22 క్యారెట్ల ధర రూ.73,750గా.. 24 క్యారెట్ల ధర రూ.80,450గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,900గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.80,600గా ఉంది. మరోవైపు వరుసగా మూడు రోజులు స్థిరంగా ఉన్న వెండి ధర కూడా పెరిగింది. బులియన్ మార్కెట్‌లో నేడు కిలో వెండిపై వెయ్యి పెరిగి.. రూ.99,000గా కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి రూ.1,06,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతాలలో 99 వేలుగా నమోదైంది. చెన్నైలో రూ.1,08,000గా కొనసాగుతోంది.

## ఐపీఓకు సిద్ధమైన స్విగ్గీ..



ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపీఓకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ధరల శ్రేణిని రూ.390గా నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మొత్తం రూ.11,300 కోట్ల సమీకరణకు వస్తున్న స్విగ్గీ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 6 నుంచి 8 వరకు కొనసాగనుంది. స్విగ్గీ పోటీదారైన జొమోటో ఐపీవో జులై 2021లో రూ.9,375 కోట్లతో ప్రారంభించింది. గత సంవత్సరం దీని స్టాక్ 136 శాతానికి పెరిగింది. తాజాగా స్విగ్గీ కూడా నవంబర్ నుంచి ఐపీవోను ప్రారంభించేందుకు రెడీ అయింది. ఐపీఓలో భాగంగా రూ.6,800 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ప్రస్తుత వాటాదారులు తమ షేర్లు విక్రయించనున్నారు. మరో రూ.4500 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా సమీకరించనున్నారు. ఈ నిధులు కంపెనీకి చేరనున్నాయి. ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ప్రోసస్‌కు స్విగ్గీలో 31 శాతం వాటా ఉంది. ఎంఐహెచ్ ఇండియా ఫుడ్ హెూల్డింగ్స్ రూపంలో వాటాలు ఉన్నాయి. ఇందులో ఐదో వంతు వాటాను ఐపీఓలో భాగంగా విక్రయించనున్నట్లు తెలుస్తోంది. సాఫ్ట్ బ్యాంక్‌కు కూడా స్విగ్గీలో వాటాలు ఉన్నాయి. బెంగళూరుకు చెందిన స్విగ్గీని 2014లో స్థాపించారు. 2022లో చివరిసారిగా నిధులను సమీకరించిన వేళ కంపెనీ విలువ 10.7 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టారు. ఇదే విభాగంలో 2021లో మార్కెట్లో ఎంట్రీ ఇచ్చిన జొమాటో రూ.9,375 కోట్లు నిధులను సమీకరించింది. ఇష్యూ ధర కంటే 52 శాతం ప్రీమియంతో లిస్ట్ అయింది. గతేడాది 136 శాతం మేర రాణించింది. ఈ ఏడాది వస్తున్న అతి పెద్ద ఐపీఓల్లో స్విగ్గీ కూడా ఒకటి కావడం విశేషం.

## జియో పేమెంట్స్‌కు అగ్రిగేటర్ లైసెన్స్..



జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన జియో పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఆన్‌లైన్ పేమెంట్స్ అగ్రిగేటర్‌గా కొనసాగేందుకు ఆర్‌బీఐ నుంచి అనుమతి లభించింది. ఈ విషయాన్ని కంపెనీ మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. అక్టోబర్ 28 నుంచి సర్టిఫికేషన్ చెల్లుబాటు అవుతుందని కంపెనీ పేర్కొంది. ఈనేపథ్యంలో జియో ఫైనాన్షియల్ షేరు నేడు రాణించింది. ఎన్ఎస్ఈలో స్వల్పంగా లాభపడి రూ.323 వద్ద కొనసాగుతోంది. మరోవైపు దన్‌తేరస్ సందర్భంగా జియో ఫైనాన్షియల్ సంస్థ కొత్త సేవలకు శ్రీకారం చుట్టింది. జియో ఫైనాన్షియల్ యాప్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేసేందుకు 'స్మార్ట్ గోల్డ్' సదుపాయాన్ని తీసుకొచ్చింది. తమ యాప్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేయొచ్చని తెలిపింది. రూ.10 నుంచి పెట్టుబడి పెట్టొచ్చని పేర్కొంది. కావాలంటే డిజిటల్ గోల్డ్‌ను క్యాష్ రూపంలో గానీ, ఫిజికల్ గోల్డ్‌గానూ పొందొచ్చని తెలిపింది. జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ కలిసి రెండు జాయింట్ వెంచర్ కంపెనీలను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించాయి. జియో బ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటుచేశాయి. ఈమేరకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి సర్టిఫికెట్ అందుకున్నట్లు ఇరు కంపెనీలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలను త్వరలో ప్రారంభించనున్నాయి.

## వరుస నష్టాలకు బ్రేక్..



దేశీయ స్టాక్ మార్కెట్‌లో వరుస నష్టాలకు బ్రేక్ పడిరది. అంతర్జాతీయ మార్కెట్‌లోని ప్రతికూల పరిస్థితులు కారణంగా గత వారం సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. అయితే ఈ వారం ఆసియా మార్కెట్‌లోని అనుకూల సంకేతాలు మన మార్కెట్‌కు కలిసొచ్చింది. దీంతో సోమవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు.. చివరి దాకా భారీ లాభాల దిశగా దూసుకెళ్లింది. ముగింపులో సెన్సెక్స్ 602 పాయింట్లు లాభపడి 80, 005 దగ్గర ముగియగా.. నిఫ్టీ 158 పాయింట్లు లాభపడి 24, 339 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ. 84.07 దగ్గర ముగిసింది. ఇక నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐషర్ మోటార్స్, అదానీ పోర్ట్స్ లాభపడగా.. కోల్ ఇండియా, బజాజ్ ఆటో, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్ నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 3 శాతం, మెటల్ ఇండెక్స్ 2 శాతం, ఫార్మా, మీడియా, రియాల్టీ 1 శాతం చొప్పున పెరగడంతో అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లో ముగిశాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1 శాతం లాభపడ్డాయి.



## గూగుల్‌కు రూ.26 వేల కోట్ల జరిమానా

ఒక్క చిన్న సంస్థను తన టెక్నాలజీతో తొక్కేసిన కేసులో దిగ్గజ సెర్చింజన్ గూగుల్‌కు భారీ జరిమానా పడిరది. 2006లో బ్రిటన్ చెందిన శివన్, ఆడమ్ రాఫ్ అనే దంపతులు ధరలను పోల్చుకోవడానికి వీలుగా 'ఫౌండమ్' అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. కాగా.. సెర్చింజన్‌లో కీ వర్డ్ ఉపయోగించి వెతికినప్పటికీ ఫౌండమ్ కనిపించకుండా గూగుల్ కుట్ర చేసిందనేది ప్రధాన అభియోగం. ఈ విషయాన్ని వ్యవస్థాపకులు గూగుల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. పట్టించుకోలేదు. దీంతో వారు యూరోపియన్ కమిషన్‌కు 2010లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తులో గూగుల్ నిర్లక్ష్యం, అన్యాయం చేసినట్లు తేలింది. దీంతో గూగుల్‌పై 2.4 బిలియన్ పౌండ్స్ (దాదాపు రూ.26వేల కోట్లు) జరిమానా విధిస్తూ 2017లో తీర్పునిచ్చింది. దీనిపై గూగుల్ మళ్లీ అప్పీల్‌కు వెళ్లడంతో ఇటీవల యూరోపియన్ కోర్టు ఆఫ్ జస్టిస్ శివన్, ఆడమ్ రాఫ్‌లకు అనుకూలంగా తీర్పునిచ్చింది.

## ఎలక్ట్రిక్ కం పెట్రోల్ కారు



ఈ మధ్యకాలంలో ఎలక్ట్రిక్ కార్ల వినియోగం నెమ్మదిగా పెరుగుతోంది. ఇంధన నిర్వహణ ఖర్చులు చాలా తక్కువ ఉండడం వల్ల కొంత మంది వీటిపై మక్కువ చూపిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వా లు కూడా తగిన ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటి వాడకం వల్ల ఒకవైపు పర్యావరణానికి మేలు జరుగుతుండగా, మరోవైపు పెట్రో ఉత్పత్తులు/దిగుమతుల మీద ఆధారపడడం తగ్గుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, వాహనం కొనుగోలు చేసేటప్పుడు ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేస్తే ప్రయోజనముంటుందా లేదా పెట్రోల్ వాహనాన్ని కొనుగోలు చేస్తే ఉపయోగముంటుందా అనేది వినియోగదార్లు ముందుగా తెలుసుకోవాలి. పెట్రోల్ కారుతో పోలిస్తే, ఎలక్ట్రిక్ వాహనం ధర ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా సాధారణ వినియోగదారులు దీన్ని కొనుగోలు చేయడం కష్టమే అని చెప్పొచ్చు. ఉదాహరణకు, టాటా నెక్సాన్ పెట్రోల్ వెర్షన్(బేసిక్ మోడల్) ఆన్ రోడ్ ధర రూ.9.55 లక్షలు ఉండగా, అదే టాటా నెక్సాన్ ఈవీ ప్రైమ్ బేసిక్ మోడల్ ధర రూ.14.50 లక్షల వరకు ఉంది. ధరలో ఇంత వ్యత్యాసం ఉండడం వల్ల సామాన్య వినియోగదారులకు ఆర్థిక భారం అవుతుంది కాబట్టి, తక్కువ ధరకు లభించే పెట్రోల్ వెర్షన్‌ను కొనుగోలు చేయడానికి ఎక్కువ అవకాశముం టుంది. అంతేకాకుండా, కారులో తక్కువ దూరం ప్రయాణించే వినియోగదారులకు పెట్రోల్ కారే మేలని, దీనివల్ల ఇంధనానికి అధిక ఖర్చు ఉండదని కొన్ని వర్గాలు భావిస్తున్నాయి. అయితే, రాబోయే కాలంలో తక్కువ ధరకు ఎలక్ట్రిక్ కార్లను తయారు చేసేందుకు కారు కంపెనీలు నిరంతరం తమ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నందున కార్ల విక్రయాలు కూడా ఊపందుకుంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సస్పెండ్

**తిరుపతి, అక్టోబర్ 29 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెండ్ చేసినట్లు సోమవారం సాయంత్రం ఈవో గురుప్రసాద్ తెలిపారు. తన పదోన్నతి కోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలను ఆలయానికి సమర్పించారంటూ సోమశేఖర్ గురుకుల్‌పై లాయర్ రవికుమార్ ఆరునెలల క్రితం దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఈవో వెంకటేశుకు తప్పుడు ధ్రువపత్రాల విషయాన్ని పరిశీలించి నివేదికను అందించాలని దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో ఆలయంలో దేవదాయ శాఖ అధికారులు సోదాలు నిర్వహించగా ఆయన ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు తప్పుడు పత్రాలని తేలింది. అయితే సోమశేఖర్ గురుకుల్‌కు అప్పటి ఆలయ ధర్మకర్తల మండలి అండ ఉండడంతో ఈవో ఏం చేయలేకపోయారు. ఈ విషయంపై లాయర్ రవికుమార్ కోర్టులో దావా వేశారు. ఈ నేపథ్యంలో ఈవోగా వచ్చిన గురుప్రసాద్ దేవదాయ శాఖ ఉన్నతాధికారులకు నెల క్రితం ధ్రువీకరణ పత్రాలపై నివేదిక పంపించారు.దీంతో ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్‌గురుకుల్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆలయ ఇన్‌చార్జి ప్రధాన అర్చకుడిగా ఎస్.ఎస్. గణేష్ గురుకుల్‌ను నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ, తెలంగాణ మంత్రులు

**అమరావతి, అక్టోబర్ 29 :** తిరుమల, అక్టోబర్ 29: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంచి ఆ శ్రీనివాసుడిని దర్శించుకుంటారు భక్తులు. వారాంతాలు, సెలవుల్లో శ్రీవారిని దర్శించుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుంది. అలాగే శ్రీవారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇదిలా ఉండగా మంగళవారం తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు శ్రీవారి సేవలో తరించారు. మంత్రులకు స్వాగతం పలికిన ఆలయ అధికారులు.. దర్శనానంతరం శ్రీవారి లడ్డూ ప్రసాదాలను వారికి అందజేశారు. అలాగే నిర్మాత నాగ వంశీ కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.



## జీషన్ సిద్ధిక్‌కి, బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపు

### ఒకరిని అరెస్టు చేసిన పోలీసులు

**ముంబాయి, అక్టోబర్ 29 :** మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ హత్య తర్వాత ఆయన కుమారుడు, ఎన్సీపీ (అజిత్ పవార్) నేత జీషన్ సిద్ధిక్‌కి, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. చంపేస్తామంటూ సదరు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపు కాల్స్ అక్టోబర్ 25వ తేదీన వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ బెదిరింపులపై జీషన్ సిద్ధిక్ కార్యాలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. బెదిరింపులకు పాల్పడింది నోయిడాకు చెందిన 20 ఏళ్ల వ్యక్తి మహ్మద్ తయ్యబ్‌గా గుర్తించారు. తాజాగా అతడిని అరెస్ట్ చేశారు.

**అక్టోబర్ 17న కూడా బెదిరింపులు..**

ప్రాణాలతో ఉండాలన్నా, బిష్ణోయ్ గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ సల్మాన్ ఖాన్‌ను హెచ్చరించారు. ఈ మేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్‌కు అక్టోబర్ 17 రాత్రి మెసేజ్ చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ నంబర్ ఎవరిది, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందని కనుక్కొనే పనిలో పడ్డారు. ఈ కేసులో జంషెడ్‌పూర్‌కు 24 ఏళ్ల కూరగాయల అమ్మకందారుడు షేక్ హుస్సేన్ షేక్ మౌసిన్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జీషన్ సిద్ధిక్ అజిత్ పవార్‌కు చెందిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీలో ఇటీవలే చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆగస్టులో జీషన్‌ను వెలివేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఆ చర్య తీసుకున్నది. ఇక త్వరలో జరగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాంద్రా ఈస్ట్ నుంచి జీషన్ ఎన్సీపీ టికెట్‌పై పోటీ చేయనున్నారు. 2019 ఎన్నికల్లో ఆ స్థానం నుంచి వరుణ్ సర్దేశాయ్‌పై పోటీ చేసి గెలిచారు. మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రే మేనల్లుడు వరుణ్‌పై ఆయన విజయం సాధించారు.

## ఎయిర్‌టెల్ లాభం 3 రెట్లు

భారతీ ఎయిర్‌టెల్ జులై- సెప్టెంబరు త్రైమాసికంలో రూ.3,593 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది.2023-24 ఇదే కాల లాభం రూ.1,341 కోట్లతో పోలిస్తే, ఇది దాదాపు 3 రెట్లు (168%) అధికం. కంపెనీ ఆదాయాలు 12% అధికమై రూ.41,473 కోట్లకు చేరాయి. భారత్, ఆఫ్రికా వ్యాపారాల ఆకర్షణీయ పనితీరు ఇందుకు దోహదం చేసింది. ఎయిర్‌టెల్‌కు గత 12 ఏళ్లుగా మేనేజింగ్ డైరెక్టరు, సీఈఓగా ఉన్న గోపాల్ విత్తల్.. 2026 జనవరి 1 నుంచి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పదవి చేపడతారని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం ముఖ్య కార్యకలాపాల అధికారిగా ఉన్న శాశ్వత్ శర్మ 2026 జనవరి 1 నుంచి ఎండీ, సీఈఓ బాధ్యతలు చేపడతారని వెల్లడిరచింది. ముందస్తు సన్నద్ధత కోసం ఆయన్ను భావి సీఈఓగా నియమించినట్లు వెల్లడిరచింది. సీఈఓ డిజిగ్నేట్‌గా వినియోగదారు సంబంధిత వ్యాపారాల బాధ్యతలన్నీ శర్మ చూసుకోనున్నారు. 'బలమైన పనితీరుతో మరో త్రైమాసికాన్ని ముగించాం. భారత్‌లో ఆదాయాలు త్రైమాసిక ప్రాతిపదికన 8.7% పెరిగాయి. ఆఫ్రికాలోనూ స్థిర కరెన్సీ రూపేణా ఆదాయంలో 7.7% వృద్ధి నమోదైంది. మా అంచనాలకు తగ్గట్లుగా ఒక్కో వినియోగ దారుపై సగటు ఆర్జన (ఆర్పు), కొత్త చందాదార్ల సంఖ్యలో పెరుగుదల ఉండటం ఇందుకు దోహదం చేసింది. ఆర్పు రూ.233గా నమోదైం ద'ని గోపాల్ విత్తల్ తెలిపారు. సమీక్షిస్తున్న త్రైమాసికంలో 42 లక్షల మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదార్లను జత చేర్చుకున్నట్లు వెల్లడిం చారు. భారత్‌లో టెలికాం మూలధన పెట్టుబడు లపై ప్రతిఫలం (ఆర్ఓసీఈ) 11 శాతమే ఉన్నందున, టారిఫ్‌లలో మరిన్ని సవరణలు అవసరమని భావిస్తున్నట్లు విత్తల్ అన్నారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక




# వాంఖడేలో మొదటి రోజు ఎవరికి అనుకూలం

భారత్-న్యూజిలాండ్ మధ్య మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా.. చివరి మ్యాచ్ నవంబర్ 1 నుంచి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఇప్పటికే.. ఈ సిరీస్‌ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్.. క్లీన్ స్వీప్ పై కన్నేసింది. మరోవైపు.. చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండి యా చూస్తోంది. కాగా.. సిరీస్ స్కోర్‌లైన్ ఎలా ఉంటుందనేది సిరీస్ చివరి మ్యాచ్ నిర్ణయిస్తుంది. ఇదిలా ఉంటే పిచ్ ఎలా ఉంటుందో మూడో టెస్టుకు సంబం ధించిన రిపోర్ట్ బయటకు వచ్చింది. ఇక్కడ ర్యాంక్ టర్నర్ పిచ్ ఉండదని, దానిపై స్పిన్నర్లకు టర్న్ వస్తుందని.. అయితే మొదటి రోజు పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని నివేదికలలో పేర్కొన్నారు. బెంగళూరులో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలిస్తే.. పూణెలో స్పిన్నర్లకు అనుకూలించింది. అయితే ముంబైలో వాతావరణం కాస్త భిన్నంగా ఉండవచ్చు. సోమవారం బీసీసీఐ చీఫ్, పిచ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్.. ఎలైట్ ప్యానెల్ క్యూరేటర్ తపోష్ ఛటర్జీతో పాటు ముంబై వాంఖడే స్టేడియం క్యూరేటర్ రమేష్ మముంకర్ కలిసి పిచ్‌ను సమీక్షించారు. "ఇది స్పోర్టింగ్ ట్రాక్ అవుతుం ది. ప్రస్తుతం పిచ్‌పై కొంత పచ్చిక ఉంది. ఈ వికెట్ మొదటి రోజు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉ ంటుందని భావిస్తు న్నారు. అయితే రెండవ రోజు నుండి స్పిన్నర్లు టర్న్ పొందడం ప్రారంభిస్తుంది" అని తెలిపారు. చివరిసారిగా 2021 డిసెంబర్‌లో ఇరు జట్ల మధ్య ఇక్కడ టెస్టు మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో భారత్ 372 పరుగుల తేడాతో గెలుపొందింది. అయితే ఆ మ్యాచ్‌లో మొదటి రోజు నుండి స్పిన్నర్లకు సహకరిం చింది.
భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేయ గా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగులు మాత్రమే చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 276/7 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ జట్టు 167 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో అజాజ్ పటేల్ ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. మరోవైపు.. టీమిండియా బౌలర్ అశ్విన్ 42 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టాడు.



# మ్యాచ్‌లో ఓటమి తర్వాత రిటైరవ్వడమే సరైనదని గ్రహించాను : మాథ్యూ వేడ్

ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మాథ్యూ వేడ్ మంగళవారం అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. టీ20 ప్రపంచకప్ 2024 సూపర్-8లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమి చెందడంతో తన కెరీర్ ముగిసిందని గ్రహించినట్లు మాథ్యూ వేడ్ చెప్పాడు. 13 ఏళ్ల పాటు ఆస్ట్రేలియా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వేడ్ 225 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. 36 ఏళ్ల మాథ్యూ వేడ్ మూడు టీ20 ప్రపంచ కప్‌లలో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2021లో ఆస్ట్రేలియా మొదటిసారి %u%20 ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకుంది. మాథ్యూ వేడ్ ఆ జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. మాథ్యూ వేడ్ మాట్లాడుతూ.. 'ఈ ఏడాది 20 ప్రపంచకప్‌లో సూపర్-8 రౌండ్‌లో భారత్‌పై మ్యాచ్‌లో 24 పరుగుల తేడాతో ఓడిపోవడంతో నా కెరీర్ ముగిసిందని ఆ క్షణం నేను గ్రహించాను. అదొక ఎమోషనల్ మూమెంట్. నేను ఈ జట్టులో ఆడటం.. సంవత్సరాలుగా నేను నిర్మించుకున్న సంబంధాలను ఆస్వాదించాను. ఈ గ్రూప్, కోచింగ్ స్టాఫ్‌తో చాలా అనుబంధాన్ని అనుభవించాను. భారత్‌తో జరిగిన ఓటమి నేను కూర్చుని నా కెరీర్‌ను ప్రతిబింబించే క్షణం.. మొత్తం విషయం గురించి కొంచెం భావోద్వేగంగా ఆలోచించాను. గత కొన్నేళ్లుగా నేను మంచి ప్రదర్శన కనబరిచాను. జట్టును నిర్మించిన విధానంలో నేను ఫినిషింగ్ పాత్రను పొందానని పేర్కొన్నాడు. మాథ్యూ వేడ్ తన వారసుడిగా జోష్ ఇంగ్లిస్ సరైన ఎంపిక అని పేర్కొన్నాడు. ఆ టోర్నీ తర్వాత జోష్ ఇంగ్లిస్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా రావడానికి సరైన సమయం వచ్చిందని వేడ్ చెప్పాడు. ఇంగ్లీష్ రావడానికి సరైన సమయం వచ్చింది. ఇటీవల కాలంలో అతడు ఏం చేశాడో తెలుసు.. అతడు జట్టులో పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఆస్ట్రేలియాకు టాప్ నుండి మిడిల్ ఆర్డర్ వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాడు కావాలి. ఇంగ్లీష్ ఏదైనా స్థానం ఇష్టపడుతాడు. ఇప్పుడు ఇంగ్లీషుకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నాడు. మాథ్యూ వేడ్ ఆస్ట్రేలియాలో దేశీవాళీలో ఆడటం కొనసాగిస్తాడు. ప్రపంచవ్యాప్తంగా ఫ్రాంచైజీ క్రికెట్‌లో పాల్గొంటాడు. ఆస్ట్రేలియాతో కోచింగ్ జర్నీ కూడా ప్రారంభించనున్నాడు. పాకిస్థాన్‌తో స్వదేశంలో జరిగే టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో కోచింగ్ స్టాఫ్‌లో వేడ్‌కు చోటు కల్పించారు.

# ముంబై పిచ్ మొదటి రోజు బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది

సొంతగడ్డపై ఎదురులేని భారత్.. న్యూజిలాండ్‌తో మూడు టెస్టు సిరీస్‌ను సునాయాసంగా గెలుస్తుందని అందరూ అనుకున్నారు. టీమిండియాకు ప్రధాన అస్త్రం అయిన స్పిన్ ఉచ్చులోనే పడి భారత బ్యాటర్లు తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. కివీస్ రెండు టెస్టుల్లోనూ విజయం సాధించి.. భారత గడ్డపై మొదటిసారి టెస్టు సిరీస్‌ను సొంతం చేసుకుంది. నవంబర్ 1 నుంచి ముంబై వేదికగా జరిగే మూడో టెస్టులో అయినా గెలిచి పరువు కాపాడుకోవాలనుకుంటోంది. ఈ క్రమంలోనే పిచ్ విషయంలో టీమిండియా కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బెంగళూరు, పూణే టెస్టుల్లో మొదటి రోజు నుంచే పిచ్ స్పిన్నర్లకు సహకరించింది. దీనిని దృష్టిలో ఉ ంచుకొని.. ముంబైలోని వాంఖడే పిచ్‌ను భిన్నంగా రూపొందిస్తున్నారని తెలుస్తోంది. మొదటి రోజు నుంచే బ్యాటర్లకు అనుకూలించేలా పిచ్ తయారుచేస్తున్నారని సమాచారం. ముంబై పిచ్ మొదటి రోజు బ్యాటింగ్ అనుకూలిస్తుందని, రెండో రోజు నుంచి స్పిన్నర్లకు సహకరిస్తుందని బీసీసీఐ సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం పిచ్‌పై కాస్త పచ్చిక ఉన్నా.. స్పోర్టింగ్ ట్రాక్ అని చెప్పాయి. సోమవారం బీసీసీఐ చీఫ్ పిచ్ క్యూరేటర్ ఆశిశ్ బౌమిక్, ఎలైట్ ప్యానెల్ క్యూరేటర్ తపోష్ ఛటర్జీ పిచ్‌ను సమీక్షించేందుకు వాంఖడే క్యూరేటర్ రమేశ్ మముంకర్‌ను కలిశారు.

# కేన్ విలియమ్సన్ మూడో టెస్ట్‌కు సైతం దూరం



భారత్‌తో మూడో టెస్ట్‌కు ముందు న్యూజిలాండ్‌కు బిగ్ షాక్ తగిలింది. కివీస్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ మూడో టెస్ట్‌కు సైతం దూరమయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని కారణంగా న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. గజ్జల్లో గాయం కారణంగానే బెంగళూరు, పూణేలో జరిగిన మొదటి రెండు టెస్టులకు సైతం కేన్ మామ దూరమయిన విషయం తెలిసిందే. ఇటీవల శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో కేన్ విలియమ్సన్ గజ్జల్లో గాయం అయింది. పూర్తిస్థాయి ఫిట్‌నెస్ కోసం న్యూజిలాండ్‌లో పునరావాసం పొందుతున్నాడు. రిహాబ్‌లో ఉ న్న అతడు మూడో టెస్ట్ కోసం భారత్‌కు రావడం? లేదని న్యూజిలాండ్ మేనేజ్‌మెంట్ నేడు స్పష్టం చేసింది. వచ్చే నెలలో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్ దృష్ట్యా.. విలియమ్సన్‌ను మూడో టెస్ట్‌కు దూరంగా ఉ ంచామని తెలిపింది. విలియమ్సన్ స్థానంలో మార్క్ చాప్‌మన్‌ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ టీమ్ భారత్‌కు వచ్చింది. తొలి రెండు మ్యాచ్‌లు గెలిచిన కివీస్.. ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరిదైన మూడో టెస్ట్ ముంబై వేదికగా నవంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది. కేన్ మామ లేకున్నా.. కివీస్ అద్భుత విజయాలు సాధిస్తోంది. చరిత్రను తిరగరాస్తూ.. భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, టామ్ బండెల్, టామ్ లాతమ్‌లు రాణిస్తున్నారు.

# దీపావళి రోజే రిటెన్షన్ జాబితా..



ఐపీఎల్ 2025కు ముందు మెగా వేలం జరగనుంది. వేలంకు సంబంధించిన రిటెన్షన్ పాలసీని ఐపీఎల్ పాలక మండలి ఇప్పటికే ప్రకటించింది. ఆర్‌టీఎంతో కలిసి మొత్తంగా ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఇందులో గరిష్టంగా ఐదుగురు క్యాప్‌డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లను తీసుకోవాలి. విదేశీ ఆటగాళ్ల విషయంలో ఎలాంటి పరిమితులు లేవు. రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను ఫ్రాంఛైజీలు అక్టోబరు 31లోపు సమర్పించాలి. తుది గడువుకు ఇంకా రెండు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే ఫ్రాంఛైజీలు రిటెన్షన్ జాబితాలను సిద్ధం చేసుకున్నాయి. 10 ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితాలను ఐపీఎల్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ ఛానెల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అలానే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో సినిమాలో కూడా లైవ్ చూడొచ్చు. రిటెన్షన్ జాబితాలకు సంబంధించి తాజాగా స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలు ఓ ప్రోమోను రిలీజ్ చేశాయి. అక్టోబర్ 31 సాయంత్రం 4.30 గంటల నుంచి రిటెన్షన్ జాబితాలను ప్రకటిస్తామని పేర్కొన్నాయి. జియో సినిమాలో ఈ లైవ్‌ను ఫ్రీగా వీక్షించవచ్చు. స్టార్‌స్పోర్ట్స్ ఛానెల్స్‌లో చూడాలంటే మాత్రం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందే. నవంబర్ 30న మెగా వేలం నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోంది. రిటైన్ చేసుకునే ముగ్గురు ఆటగాళ్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. మరో ఇద్దరిని రిటైన్ చేసుకోవాలంటే రూ.18 కోట్లు, రూ.14 కోట్లు ఖర్చు చేయాలి. అన్‌క్యాప్‌డ్ ఆటగాళ్లకు రూ.4 కోట్లు చెల్లించాలి. ఈసారి టీమ్ పర్స్ వాల్యూను రూ.120 కోట్లకు పెరిగింది. రిటెన్షన్ జాబితాల కోసం ఫాన్స్ అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## శ్రీముఖి అందం ముందు హీరోయిన్లు కూడా దిగదుడుపే



బుల్లితెరపై స్టార్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓవైపు టీవీల్లో వరుసగా రియాల్టీ షోస్ చేస్తూనే.. మ-రోవైపు సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తుంది. స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది. స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది. మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది. ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది. ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉ ంటాయి.



## రెండు పడవల మీద నీల్ ప్రయాణం

### సలార్-2 స్టార్ట్.. మరోవైపు ఎన్టీఆర్‌తో

నీల్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్నారు. త్వరలోనే ఆయన డార్లింగ్ సినిమా విషయంలో గుడ్ న్యూస్ చెప్పబోతున్నారు. ఈ ఏడాదే షూటింగ్ జరుగుతుందట.. అంటూ నిన్న మొన్నటిదాకా వైరల్ అయిన న్యూస్.. ఇప్పుడు నిజంగానే నిజమైంది. డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్దరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్దరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హెూప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హెూప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఇటు కల్కి సీక్వెల్ న్యూ ఇయర్‌లో స్టార్ట్ అయ్యే సూచనలు బాగానే కనిపిస్తున్నాయి.



## డిసెంబరు 20న విడుదల కానున్న 'శారీ'

### భారీగా ప్లాన్ చేసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న 'శారీ' చిత్రం డిసెంబరు 20న థియేటర్‌లో విడుదలకానుంది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా రిలీజ్ డేట్ వెల్లడించారు. ఇందులో యువనటి ఆరాధ్య దేవి హీరోయిన్‌గా నటించగా, సత్య యాదు హీరో. పలు వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగా రూపొందించారు. తమిళం, తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందిన ఈ చిత్రానికి గిరి కృష్ణ కమల్ దర్శకుడు. ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమైంది. అతి ప్రేమ భయంకరంగా ఉంటుందనేది ఈ సినిమా మూల కథ. సోషల్ మీడియాలో జరిగే కొన్ని ఊహించని విషయాల వల్ల సమాజంతో పాటు వ్యక్తిగత జీవితంలో జరిగే మార్పులు ఇందులో ప్రధానంగా ప్రస్తావించారు. ఇందులో భయపెట్టే ప్రేమికుడి పాత్రలో సత్య యాదు నటించారు. %కాగా.. ఈ చిత్రంలో నటించిన ఆరాధ్య దేవి కేరళకు చెందిన వర్ధమాన నటి. గతంలో శ్రీలక్ష్మి అనే పేరుతో పరిశ్రమకు పరిచయమైంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎవరో తనకు ఫార్వార్డ్ చేసిన ఆరాధ్య రీల్స్ చూసి ఈమెను కనిపెట్టి కోత్త పేరు పెట్టి మరీ ఈ 'శారీ' చిత్రంలో హీరోయిన్‌గా రాంగోపాల్ వర్మ ఎంపిక చేయడం గమనార్హం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పోస్టర్లు ప్రేక్షకులను అమితంగా ఆకర్షించిన విషయం తెల్సిందే.

## సంక్రాంతి పోటీ నుంచి తండేల్ ఔట్

'కస్టడీ' సినిమా తర్వాత అక్కినేని నాగ చైతన్య నటిస్తోన్న కొత్త చిత్రం తండేల్. మెచ్చుటగా మూడోసారి దర్శకుడ చందూ మొండేటితో జత కట్టిన ఆయన ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సాయి పల్లవి రెండోసారి చైతూతో చేస్తుండగా దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాని పాన్ ఇండియా ప్రాజెక్ట్ రిలీజ్ చేయడానికి గీత ఆర్ట్స్ ప్లాన్ చేసింది. అయితే ఈ సినిమా విడుదల విషయంలో అనేక వార్తలు వినిపిస్తున్న సమయంలో ఈ చిత్ర దర్శకుడు ఓ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో తంగేల్ రిలీజ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనవరికి తండేల్ సినిమా విడుదలకు సిద్దంగా ఉంటుందని, మరో 10 రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని అన్నారు. ఈ డిసెంబర్ 25కి సినిమా రిలీజ్‌కు రెడీ కాదని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ విడుదల ఉందని ఉందని అల్లు అరవింద్, వెంకీ మామ సినిమా వస్తుందని చైతన్య ఆలోచిస్తే సంక్రాంతికి కూడా తండేల్ మూవీ రిలీజ్ ఉండదని అన్నారు. దీంతో ఇప్పుడు ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. అక్కినేని ఫ్యామిలీకి ఎంతో కలిసొచ్చే సంక్రాంతికి తండేల్ సినిమా విడుదలపై అనుమానాలు రావడంతో సినిమా రిలీజ్ డేట్‌పై అప్డేట్ ఇవ్వాలంటూ నాగచైతన్య ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ సినిమాలపైన ఉన్న శ్రద్ధ మీ సినిమా రిలీజ్‌పై లేదు అటూ చురకలు పెడుతునే సినిమా థియేటర్ రిలీజ్ ఏమొద్దు డైరెక్టు ఓటీటీ రిలీజ్ చేయడంటూ ఓ రేంజ్‌లో కామెంట్లు చేస్తున్నారు. ఇదిలాఉండగా.. ఇప్పటికే సంక్రాంతి పోటీలో నుంచి చిరంజీవి 'విశ్వంభరస తప్పుకోవడంతో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్ విడుదలకు రెడీ అవుతుండగా, బాలయ్య, బాబీ సినిమా, మరోవైపు వెంకీ, అనిల్ రావిపూడి సినిమాలు బరిలో ఉన్నాయి.

